16-08-2025, శనివారం
TELTEL/2016/69862
# జనం పవర్
తెలుగు దినపత్రిక
సంపుటి: 10 | సంచిక:80 | వెల:05
JANAM POWER




EDITOR:
BANDARI MARUTHI



# భారత్‌ను కాపాడే సుదర్శన చక్రం



శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం

రక్షణ విషయంలో కీలక నిర్ణయం

దేశీయ సాంకేతికతతో అభివృద్ధి

బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా సుదర్శన చక్రం

పంద్రాగస్టు వేడుకల్లో ప్రధాని నరేంద్రమోడీ

**జనం పవర్, హైదరాబాద్:**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో

..మిగతా 3లో

# మా పోటీ ప్రపంచంతో

తెలంగాణను అగ్రపథంలో నిలుపుతాం

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

హైదరాబాద్ ప్రపంచం దృష్టికి ఆకర్షిస్తోంది

ఆదిలాబాద్ లో కొత్త ఎయిర్ పోర్టులు రానున్నాయి

స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




**జనం పవర్, హైదరాబాద్:**

అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 1947 ఆగస్టు 15న నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందన్నారు. "దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం. నెహ్రూ స్ఫూర్తిదాయక మాటలతో దేశానికి దిశానిర్దేశం చేశారు. నాటి ప్రధాని నెహ్రూ కేవలం ప్రసంగాలతో సరిపెట్టలేదు. పటిష్ఠ భారత్ కోసం ఎన్నో చర్యలను చేపట్టారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది. ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం. సంక్షేమానికి

..మిగతా 2లో

## నేడు ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు కవిత



కుమారుడితో కలిసి తండ్రి కేసీఆర్ దగ్గరకు

2

## ట్రంప్ హెచ్చరికలు డోన్ట్ కేర్

రష్యా నుంచి భారీగా భారత్ చమురు కొనుగోలు

38 % చమురు రష్యా నుంచే..

3

## నేను పార్టీ మారడం లేదు

తప్పుడు ప్రచారం చేస్తున్నారు

మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

2

## ఫెర్టిలిటీ కేంద్రాల పై దాడులు



## ఆరు యుద్ధాలు ఆపాను

భారత్, పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి

రెండు దేశాల ఘర్షణను నేనే పరిష్కరించాను

భారత్ పాక్ యుద్ధంలో 6 నుంచి 7 యుద్ధవిమానాలు కూలాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

3

## రాష్ట్ర హక్కులను కేంద్రం కాలరాస్తోంది



నిధుల కేటాయింపులు పక్షపాత ధోరణి

ఇది సమాఖ్య వ్యవస్థకు మంచిదికాదు

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

2



## 100 కు చేరిన మరణాలు

3

జమ్ము క్లౌడ్ బరస్ట్ పై సీఎం వెల్లడి

తుడిచిపెట్టుకుపో భవనాలు, దుకాణాలు

గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్

ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా

300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్

ఘటనా సమయంలో దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా







Contact: 96181 81112

# రాష్ట్ర హక్కులను కేంద్రం కాలరాస్తోంది

**నిధుల కేటాయింపులు పక్షపాత ధోరణి**

**ఇది సమాఖ్య వ్యవస్థకు మంచిదికాదు**

**తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్**




**జనం పవర్, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కేంద్రం హరిస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విమర్శించారు. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. కేంద్రంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన నిధులను కేటాయించడంలో కేంద్రం పక్షపాతం చూపిస్తోందని స్టాలిన్ ఆరోపించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం వాదించి, నిరసనలు తెలిపి, పిటిషన్లు దాఖలు చేయాల్సిన పరిస్థితిలో ఉన్నామన్నారు. ఇది సమాఖ్య వ్యవస్థకు మంచిదికాదన్నారు. ప్రతి రాష్ట్రానికి స్వతంత్ర గుర్తింపు ఉండాలన్నారు. అప్పుడే భారత కీర్తి ప్రపంచస్థాయిలో ప్రకాశిస్తోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి నిర్వహించే 'ఎట్ హోమ్' కార్యక్రమానికి స్టాలిన్ హాజరు కాకపోవచ్చని తెలుస్తోంది. మరోవైపు గవర్నర్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం గురించి ప్రస్తావించ లేదు. తమిళనాడు ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. పేదలపై వివక్ష, మాదకద్రవ్యాల వాడకం, మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.

# నేను పార్టీ మారడం లేదు

**తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**




**జనం పవర్, హైదరాబాద్:**

పార్టీ మార్పుపై ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లొంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో స్తైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవెర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

# నేడు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు కవిత



**కుమారుడితో కలిసి తండ్రి కేసీఆర్ దగ్గరకు**

**జనం పవర్, హైదరాబాద్:**

నేడు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు ఎమ్మెల్సీ కవిత వెళ్లనున్నారు. చిన్న కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం కోసం ఫామ్ హౌజ్‌కి వెళ్తున్నారు. రేపు మధ్యాహ్నం ఫామ్ హౌజ్ కు వెళ్తున్నట్లు సమాచారం. ఎల్లుండి అమెరికాకు బయలు దేరనున్నారు. 15 రోజుల పాటు అమెరికా పర్యటనలోనే ఉండనున్నారు. కవిత చిన్న కుమారుడిని అమెరికాలో యూనివర్సిటీలో జాయిన్ చేయనున్నారు. కొన్ని రోజులుగా కేటీఆర్, కవితకు మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఈ నెల ఆగస్టు పదిన బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హై కమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తాననని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత.



# మా పోటీ ప్రపంచంతో

**మొదటి పేజీ తరువాయి**

కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన. దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. రేషన్‌షాపులు పేదవాడి ఆకలితీర్చే భరోసా కేంద్రాలుగా మారాయి.



**రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. విత్తనాలు వేసే నాటికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేశాం. పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశాం. రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తున్నాం. ధాన్యం విక్రయించిన 48 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేశాం. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించాం.

**గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన వాటా సాధించేవరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. అంత డబ్బును వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవడం జరగదు. ఎన్నో శతాబ్దాలుగా హైదరాబాద్ అంటే ఒక బ్రాండ్ ఉంది. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌ను మరింత ముందుకుతీసుకెళ్తాం. ఇటీవల ప్రపంచ సుందరీమణుల పోటీలకు హైదరాబాద్ వేదికైంది. పోటీలకు వచ్చిన వారికి తెలంగాణ ప్రత్యేకతలు చూపించాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ నిర్మాణానికి 200 ఎకరాలు కేటాయించాం. హైదరాబాద్‌లో జరిగిన బయో ఏసియా సదస్సు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇక్కడి ఫార్మా కంపెనీలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి.

**మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం**

మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం చూపుతాం. హైదరాబాద్ గేట్ వేతో తెలంగాణ ముఖచిత్రాన్ని చాటిచెప్తాం. బాపూ ఘాట్‌ను గాంధీ సరోవర్ పేరుతో అభివృద్ధి చేస్తాం. మనకు శంషాబాద్ విమానాశ్రయం ఒక్కటే ఉంది. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు కొత్త ఎయిర్‌పోర్టులు రానున్నాయి. హైదరాబాద్‌బెంగళూరు కారిడార్‌లో కీలక ప్రాజెక్టులు నిర్మిస్తాం. హైదరాబాద్‌ను శుభ్రమైన, సౌకర్యవంతమైన నగరంగా మారుస్తాం. శుభ్రమైన నగరమే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే హైడ్రా వ్యవస్థ. ఆనాటి పాలకులు హిమాయత్‌సాగర్, హుస్సేన్ సాగర్‌తో వరదకు పరిష్కారం చూపారు. చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలవడంతో ఇబ్బంది పడుతున్నాం. ఢిల్లీ, బెంగళూరు పరిస్థితి రావొద్దంటే కబ్జాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. అందుకు హైడ్రాకు అందరం సహకరించాల్సి ఉంది. రూ.30 వేల కోట్ల విలువైన భూములను హైడ్రా కాపాడింది. కబ్జాలతో కనుమరుగైన బతుకమ్మ కుంటలను హైడ్రా పునరుద్ధరించింది.

**ప్రపంచానికే ఆదర్శంగా నిలుపుతాం**

ప్రపంచానికే ఆదర్శంగానిలిచేలా, తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ రైజింగ్2047 పేరుతో విజనరీ డాక్యుమెంట్ ఏర్పాటు చేశాం. విజనరీ డాక్యుమెంట్ డిసెంబర్ 9న ప్రజల ముందు ఉంచుతాం. భారత్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ నగరం నిలుస్తుంది. 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీలో తెలంగాణ అగ్రభాగస్వామిగా నిలుస్తుంది. జీడీపీలో ప్రస్తుతం 5 శాతం ఉన్న వాటాను 10శాతానికి పెంచుతాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. విశ్వ క్రీడల్లో మన ఖ్యాతి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. మన యువతకు క్రీడా సదుపాయాల కోసం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. పోలీసింగ్ వ్యవస్థలో రాష్ట్ర పోలీసులు ముందు వరుసలో నిలవడం గర్వకారణం. డ్రగ్ నియంత్రణలో తెలంగాణ పోలీసులు ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిచారు. గత ప్రభుత్వం మాకు వారసత్వంగా రూ.8.21 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిపోయింది. ఓ వైపు దానికి వడ్డీలు కడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నాం'' అని రేవంత్‌రెడ్డి అన్నారు.



# ఫెర్టిలిటీ కేంద్రాలపై దాడులు

**జనం పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెర్టిలిటీ కేంద్రాల గుట్టు రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెద్దుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

# భారత్ కు ప్రపంచదేశాల స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

**జనం పవర్, హైదరాబాద్:**

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు.



''తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరపున శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవి. ఇరుదేశాలు మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నాయి'' అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

''భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ సామాజికఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాలలో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోంది. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోంది. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం'' రష్యా అధ్యక్షుడు పుతిన్

''భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్‌ల మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం'' ఇజ్రాయెల్ ఎంబసీ

''భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ మాల్దీవులకు ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుంది. ఇరుదేశాల మధ్య ఉన్నత స్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాం'' మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

''భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ వారం ప్రారంభంలో న్యూదిల్లీతో జరిపిన చర్చలు ఇరుదేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయి. మరిన్ని దౌత్య సంబంధాల కోసం ఎదురు చూస్తున్నాం'' సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు.

# ఆరు యుద్ధాలు ఆపాను



**భారత్, పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి**

**రెండు దేశాల ఘర్షణను నేనే పరిష్కరించాను**

**భారత్ పాక్ యుద్ధంలో 6 నుంచి 7 యుద్ధవిమానాలు కూలాయి**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

**జనం పవర్, హైదరాబాద్:**
రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్.. కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా పలు సంక్షోభాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించానని మరోసారి ప్రకటించుకున్నారు. భారత్‌పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణకు సంబంధించి మరోసారి అదే మాట మాట్లాడిన ఆయన.. ఆ రెండు దేశాలు అణుయుద్ధం వరకు వెళ్లాయన్నారు. ఆ సమయంలో 67 విమానాలు నేల కూలాయన్న ట్రంప్.. రెండు దేశాల ఘర్షణను తామే పరిష్కరించినట్లు చెప్పారు. ఇలా గత ఆరు నెలల్లో ఆరు యుద్ధాలను ఆపానంటూ వైట్‌హౌస్‌లో వెల్లడించారు.

''గత ఆరు నెలల వ్యవధిలో ఆరు యుద్ధాలను ఆపాను. అందుకు నేను చాలా గర్వపడుతున్నా. భారత్‌పాక్‌ల విమానాలు గగనతలంలోకి దూసుకెళ్లాయి. 6 నుంచి 7 విమానాలు నేలకూలాయి. అలా ఆ రెండు దేశాలు అణు యుద్ధానికి సిద్ధమవగా.. వాటిని మేమే పరిష్కరించాం'' అని ట్రంప్ పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన భారత్.. తమ నిర్ణయంలో ఎటువంటి విదేశీ జోక్యం లేదని స్పష్టంచేసింది. ఈ అంశంపై లోక్‌సభలో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై దాడులను ఆపాలని తమకు ఏ దేశం చెప్పలేదని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసుకున్న తర్వాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చామన్నారు.

**పుతిన్‌తో భేటీపై ఉత్కంఠ**
ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధానికి ముగింపు కోసం ప్రయత్నిస్తున్న ట్రంప్.. ఆగస్టు 15న పుతిన్‌తో (TrumpPutin Meet) భేటీకి సిద్ధమయ్యారు. అలాస్కాలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. యాంకరేజ్‌లోని ఎల్మెండోర్ఫ్‌రిచర్డ్‌సన్ బేస్‌లో ఈ సమావేశం జరగనున్నట్లు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా పని చేసినప్పుడు పుతిన్‌తో ఆరుసార్లు భేటీ కాగా.. రెండోసారి పదవి చేపట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడితో ఇదే తొలి సమావేశం.

# ట్రంప్ హెచ్చరికలు డోన్ట్ కేర్




**రష్యా నుంచి భారీగా భారత్ చమురు కొనుగోలు**

**38 శాతం చమురు రష్యా నుంచే..**

**జనం పవర్, హైదరాబాద్:**

ట్రంప్ తాటాకు చప్పుళ్లకు భారత్ ఏమాత్రం బెదరలేదు. ఆగస్టులో కూడా రోజుకు 20 బ్యారెళ్ల చొప్పున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. దేశంలోని రిఫైనరీలు ఆర్థిక వెసులుబాటుకే మొగ్గు చూపుతున్నాయి. మన దేశం రోజుకు 52 లక్షల పీపాల చమురు కొనుగోలు చేస్తుంది. దీనిలో 38 శాతం రష్యా నుంచే వస్తోంది. ఈ విషయాన్ని డేటా విశ్లేషణ సంస్థ కెప్లెర్ వెల్లడించింది.

వాస్తవానికి జులైలో రష్యా నుంచి వచ్చే చమురు రోజుకు 16 లక్షల పీపాలే ఉంది. ఆగస్టులో ఇరాక్, సౌదీ నుంచి దిగుమతి అయ్యే చమురు తగ్గించుకోవడంతో.. ఆ మేరకు రష్యా నుంచి దిగుమతులు పెరిగాయి. ఇక అమెరికా నుంచి రోజుకు 2,64,000 బ్యారెళ్లు మాత్రమే దిగుమతి చేసుకొంటున్నాం. ''ట్రంప్ కార్యవర్గం జులై చివర్లో భారీ టారిఫ్‌లు, పెనాల్టీలు విధించినా.. రష్యా నుంచి చమురు దిగుమతులు బలంగానే ఉన్నాయి. కానీ, వీటిల్లో ప్రస్తుతం స్థిరత్వం కనిపిస్తోంది. ఈ ఆర్డర్లు జూన్, జులై మొదటి వారంలో పెట్టినవి'' అని కెప్లెర్ పరిశోధకుడు సుమిత్ వెల్లడించారు. టారిఫ్‌ల కారణంగా చెల్లింపుల్లో సమస్యలు, షిప్‌మెంట్‌లో ఇబ్బందులు, పాలసీ మార్పులు వంటి వాటి ప్రభావం సెప్టెంబర్, అక్టోబర్‌లో కనిపిస్తాయన్నారు. ప్రస్తుతానికి చమురు దిగుమతులు తగ్గించుకోవాలని ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్గదర్శకాలు లేవన్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ అర్వీందర్ సింగ్ ఇటీవల మాట్లాడుతూ.. ట్రంప్ నిర్ణయం తర్వాత మాస్కో నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సూచనలు రాలేదన్నారు. ఈ క్రమంలో తాము కొనుగోళ్ల పెంపు లేదా తగ్గింపునకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఏప్రిల్ జూన్‌లో ఐవోసీ ప్రాసెస్ చేసే చమురులో రష్యా నుంచి వచ్చేదాని వాటా 22శాతం ఉంది. బీపీసీఎల్ మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకొన్నట్లు ఆ సంస్థ ఫైనాన్స్ విభాగం డైరెక్టర్ రామకృష్ణ గుప్తా వెల్లడించారు. డిస్కౌంట్ తగ్గిన కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ మొత్తం చమురు 3035శాతం వరకు మాస్కో నుంచి వచ్చేలా చూసుకొంటామన్నారు.

ప్రపంచంలో చమురు అత్యధికంగా వాడే దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. పశ్చిమ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించగానే.. న్యూదిల్లీ వెంటనే రంగంలోకి దిగింది. రష్యా నుంచి అత్యధికంగా కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. యుద్ధానికి ముందు ఆ దేశ చమురు వాటా భారత్‌లో 0.2శాతమే.. కానీ, ఆ తర్వాత అది 3540శాతానికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్ చమురుతో పోలిస్తే.. 40 డాలర్లు చౌకగా లభించేది. ఇప్పుడు ఆ డిస్కౌంట్ 1.5 డాలర్లకు మాత్రమే పరిమితమైంది. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్ అమెరికా, పశ్చిమాఫ్రికా, లాటిన్ అమెరికా మార్కెట్లను కూడా ఓ ఆప్షన్‌గా పరిశీలిస్తోంది.



# భారత్‌ను కాపాడే సుదర్శన చక్రం

**మొదటి పేజీ తరువాయి**
సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు.
సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.



**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**
''దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం''

''రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్''

''తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం''

''మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను''

''ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15,000 అందజేస్తాం''

''మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను''

''సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం''

''శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది''



# ఆస్ట్రేలియాలో స్వాతంత్ర్య వేడుకలు

**రెచ్చిపోయిన ఖలీస్తానీలు**

**జనం పవర్, హైదరాబాద్:**

ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఆస్ట్రేలియాలోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు.
మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని.. ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.
ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు.
ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూదిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటున్నామని చెప్పారు.

# 100 కు చేరిన మరణాలు

**జమ్ము క్లౌడ్ బరస్ట్ పై సీఎం వెల్లడి**

**తుడిచిపెట్టుకుపో భవనాలు, దుకాణాలు**

**గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్**

**ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా**

**300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్**

**ఘటనా సమయంలో దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా**

**జనం పవర్, హైదరాబాద్:**



జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుందని, మరో 100 మందికి గాయాలైనట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ఓ భాజపా నేత తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.

జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు.



## స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి వేడుకల్లో

# చిన్నారుల సందడి

**జనం పవర్,రామగిరి ఆగస్టు 15:**

రామగిరి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు సందడి చేశారు.



## ప్రశంసనీయ సేవలకు అధికారిక గుర్తింపు

**జనం పవర్, మంథని ఆగస్టు 15:**

మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె. సతీష్‌ను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంలో, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, విధి నిర్వహణలో చూపిన ప్రశంసనీయ సేవలందించినందుకు ఆయనకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది.



## సుభాష్‌నగర్ యూత్ క్లబ్ అధ్యక్ష–ఉపాధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

**జనం పవర్,కమాన్‌పూర్ ఆగస్ట్ 15:**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ యూత్ క్లబ్ (రీ.నం. 570/1986) అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు శుక్రవారం ఉత్సాహభరితంగా జరిగాయి. క్లబ్ గౌరవ అధ్యక్షులు గట్టు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో రేవెల్లి శివ అధ్యక్షుడిగా, ధోనికెన విజయ్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో సీనియర్ నాయకులు గట్టు సతీష్ గౌడ్, రేవెల్లి శంకర్, మల్యాల రమేష్, పంజ శ్రావణ్, పోతుల కుమార్, మాజీ అధ్యక్షుడు చిద్దిరాల అజయ్‌తో పాటు అనేక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గట్టు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, సుభాష్‌నగర్ యూత్ క్లబ్ యువతలో ఐక్యత, సామాజిక సేవా భావన పెంపొందించడంలో ముందంజలో ఉందని, ప్రతి సంవత్సరం వినాయక చవితి, దుర్గామాత ఉత్సవాలు, కృష్ణాష్టమి, దసరా వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం కల్పిస్తోందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.



## బాలపెల్లి లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జనం పవర్ జగిత్యాల ఆగస్టు 15:**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని బాలపెల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దుమ్మని సుప్రియ, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ అరుగుల కవిత, చౌటపెల్లి జమున. దొందరి గంగారాం,మడపతి ప్రమోద్, ఉదయ్, మనోహర్, రవి , పడిగల రేవంత్, శివ, రాజశేఖర్, బొక్కల చందు ,అరుముల్ల వేణు, కళ్యాణ్, సుమంత్ ,మణి, గ్రామ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ నిధి చెక్కులు అందజేస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ మరియు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్.



మంథనిలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

# పెద్దపల్లి జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో సంక్షేమ పథకాల జల్లు

- **రైతు భరోసా, ఉచిత విద్యుత్, సబ్సిడీలతో ప్రజల భారం తగ్గింపు**
- **మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ పథకాల లబ్ధి**
- **ఉపాధి హామీ, మహిళా శక్తి కార్యక్రమాలతో గ్రామీణ అభివృద్ధి వేగం**
- **ప్రజా సంక్షేమమే లక్ష్యం**
- **మైనారిటీస్ ఫైనాన్స్ చైర్మన్ కోత్వాల్ సాహెబ్**

**జనం పవర్,పెద్దపల్లి ఆగస్టు 15:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి 155.80 కోట్లు ఆదా అయ్యాయని, గ్యాస్ సిలిండర్లను రూ.500కే సరఫరా చేసి 1.18 లక్షల కుటుంబాలకు 14.03 కోట్లు సబ్సిడీ జమ చేశామని చెప్పారు. గృహజ్యోతి పథకం కింద 1.31 లక్షల కుటుంబాలకు 85.24 కోట్లు చెల్లించి ఉచిత విద్యుత్ అందించామని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 6,244 ఇండ్లకు 19.52 కోట్లు మంజూరు చేశామని వివరించారు. సన్నబియ్యం పంపిణీ, 12,168 కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద 1.51 లక్షల మంది రైతులకు 161.02 కోట్లు, యాసంగి సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలుకు రూ.926 కోట్లు చెల్లించామని, ఆయిల్ పామ్ రైతులకు 4.70 కోట్లు సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్, రామగుండం ఎత్తిపోతల, కూనారం ఆర్‌ఓబీ, గోదావరిఖని ఆసుపత్రి వంటి ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఉపాధి హామీ కింద 44,986 కుటుంబాలకు 59.55 కోట్లు, మహిళా శక్తి కార్యక్రమంలో 27 స్టిచింగ్ సెంటర్లు, క్యాంటీన్లు, మొబైల్ ఫిష్ ఔట్‌లెట్లు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. పట్టణాభివృద్ధి, అమృత పథకం కింద ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఆరోగ్యశ్రీ కవరేజీ 10 లక్షలకు పెంపు, కొత్త ఆసుపత్రుల నిర్మాణం, పాఠశాలల అభివృద్ధికి 15.81 కోట్లు, ఏఐ ఆధారిత బోధన కోసం ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు. ఉపాధి కల్పన పథకాల ద్వారా 44 వ్యాపార యూనిట్లు, 27 పరిశ్రమలకు అనుమతులు, సబ్సిడీలు మంజూరు చేసినట్టు చెప్పారు. అనంతరం 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, 4మంది విద్యార్థులకు నగదు బహుమతులు, 148 స్వయం సహాయక సంఘాలకు 17.36 కోట్లు బ్యాంకు రుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలోa ఎమ్మెల్యేలతో పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మంథనిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు**

**మంథని, ఆగస్టు 15:**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంథనిలో 79వ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకన్న మునిసిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఆర్డీఓ సురేష్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో, తాసిల్దార్ కుమారస్వామి రెవెన్యూ కార్యాలయంలో, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఎంపీడీవో శశికళ, వ్యవసాయ శాఖ ఏడీఏ అంజని తదితరులు తమ తమ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఐసిడిఎస్, పోలీస్ స్టేషన్, కోర్టు, బార్ కౌన్సిల్, పశువైద్యశాల, హమాలీ సంఘం, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో కూడా పతాకావిష్కరణలు జరిగాయి. కాకతీయ పాఠశాల విద్యార్థులు, అధ్యాపక బృందం బ్యాండ్ మేళాలతో పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించగా, పండుగ వాతావరణంలో కార్యక్రమాలు శోభాయమానంగా సాగాయి. వేడుకల్లో అధికారులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు**

**రామగుండం, ఆగస్టు 15:**

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ఈ సందేశం ఇచ్చారు. అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 257 స్వయం సహాయక సంఘాలకు రూ.13.08 కోట్ల బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యల అర్హులైన సభ్యులకు రూ.3.29 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్లు, కార్పొరేటర్లు, పలువురు నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.



**గంగాధర మండలం మధురనగర్‌లోని సాయి విన్నర్స్ ఎడ్జ్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ శ్రీ మల్లయ్య, హెడ్‌మాస్టర్ సత్యనారాయణరెడ్డి, ముఖ్య అతిథి వోడ్నాల గోపాలరెడ్డి పాల్గొన్నారు.**

**వీరు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావం ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.**

**-జనం పవర్- గంగాధర**



## జగిత్యాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి అడ్లూరి జాతీయ పతాక ఆవిష్కరణ**

**జనం పవర్.జగిత్యాల.ఆగష్టు 15**

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అభివృద్ధి నివేదికను ప్రజలముందు ఉంచి, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సమీక్షను వివరించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేదికపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో మంత్రి పర్యటించి, వివిధ శాఖల ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ప్రజల కోసం అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. వేడుకలలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే పాటలు, నృత్యాలు ప్రదర్శించి జాతీయ స్ఫూర్తిని కలిగించారు.



ముఖ్య అతిథులతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




## సింగరేణి ఉద్యోగుల సమిష్టి కృషి కి ఘన సన్మానం

**జనం పవర్, రామగిరి ఆగస్టు 15:** ఎంతో మంది వీరుల త్యాగాల కారణంగా భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం సాధించబడిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తూ నరేంద్ర సుధాకరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కొలిపాక నాగేశ్వరరావు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏరియా ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో, సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థగా, రాష్ట్ర అభివృద్ధికి, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు, థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు వివరించారు. ఉద్యోగుల సమిష్టి కృషితో ఆర్.జి3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు నిర్దేశిత ఉత్పత్తి, రవాణా లక్ష్యాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి, పరిసర గ్రామాల ప్రజలకు సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలను చేపడుతున్నదని, ఓసిపి2 గని విస్తరణలో భూ సేకరణకు సంబంధిత ప్రజలు, ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఏ చిన్న ప్రమాదం కూడా రాకుండా భద్రతతో పని చేయాలని, సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను పురస్కరించారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల, గనులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, సేవా సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాక ప్రతిభ వెలుగులు

**జనం పవర్, పెద్దపల్లి ఆగస్టు 15:**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరగగా, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించాయి. ప్రధాన అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "స్వాతంత్ర్య పోరాటంలో వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలి" అన్నారు. విద్యార్థుల ఉపన్యాసాలు ఆలోచింపజేసి, ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ సంస్కృతుల, జాతీయ నాయకుల వేషధారణలో వచ్చిన ఫ్యాన్సీ డ్రెస్ షో అందరినీ ఆశ్చర్యపరిచింది. కార్యక్రమం ముగిసిన తర్వాత పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి



- **ఎమ్మెల్యే విజయ రమణారావు**

**జనం పవర్, పెద్దపల్లి ఆగస్టు 15:**

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. రూ.55 లక్షల నిధులతో ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించి పునాది రాళ్లు వేశారు. రూ.32 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షించాలని సూచించిన ఎమ్మెల్యే, పేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, పనులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు విస్తృత నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొని, సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ.6 కోట్లు మంజూరు చేయించానని, రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించగా, కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డీఫ్ఓ శివయ్య, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపీడీఓ శ్రీనివాస్, అటవీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## సామాజిక సేవకు ఘనత

**జనం పవర్, పెద్దపల్లి ఆగస్టు 15:**

పెద్దపల్లి జిల్లాలో వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమం, డ్రగ్ అవేర్‌నెస్ వంటి విభిన్న సామాజిక కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలతను ఉత్తమ ఉద్యోగినిగా గుర్తించి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మైనార్టీస్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబెరాయ్ కోత్వాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, మత్తు పదార్థాల నివారణకు చేసిన ఆమె కృషి ఇతర ఉద్యోగులకు ఆదర్శమని అధికారులు పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా హనుమంతునిపేటకు చెందిన రక్తదాత పల్లె శాంతిరాజ్ గోదావరిఖనిలో జన్మించి పెరిగి, 2006 నుంచి కులమత భేదాలకు అతీతంగా మానవతా దృక్పథంతో రక్తదానం చేస్తూ ఇప్పటివరకు 23 సార్లు రక్తం అందించారు. ఇతరులను కూడా రక్తదాన సేవలో ప్రోత్సహిస్తూ, గ్రామస్థాయిలో మినీ మెడికల్ క్యాంపులు నిర్వహించి, డాక్టర్ల సూచనల మేరకు ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మైనార్టీస్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబెరాయ్ కోత్వాన్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో.. హమాస్ మిలిటరీ విభాగం అధిపతి మృతి

**జనం పవర్, హైదరాబాద్ :**

గాజాపై తాము ఇటీవల చేసిన దాడుల్లో హమాస్ సీనియర్ నేత, మిలిటరీ కంట్రోల్ విభాగం అధిపతి నస్సర్ మూసా మరణించినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. దాడికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. సదరన్ కమాండ్ నాయకత్వంలో ఖాన్ యూనిస్ ప్రాంతంలో చేసిన దాడుల్లో హమాస్ సీనియర్ నేతను హతమార్చినట్లు ఇజ్రాయెల్ బలగాలు ధ్రువీకరించాయి. మూసా హమాస్ సైనిక నియంత్రణ విభాగానికి అధిపతిగా పనిచేశాడు. ఇజ్రాయెల్ దళాలు, పౌరులపై దాడుల నిర్వహణకు సంబంధించిన విషయాల్లో హమాస్ సైనికులకు శిక్షణ ఇచ్చేవాడు. హమాస్ బ్రిగేడ్ కమాండర్ మహమ్మద్‌కు సన్నిహిత అనుచరుడిగానూ కొనసాగాడని ఐడీఎఫ్ పేర్కొంది.
రఫా బ్రిగేడ్‌కు సైనిక నిఘా, పరిశీలన నెట్‌వర్క్‌లకు సైతం మూసా అధిపతిగా పని చేశాడని ఐడీఎఫ్ తెలిపింది. అతడి మృతితో హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలు, సామర్థ్యాలు మరింత బలహీనపడే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై ప్రయోగించడానికి హమాస్ సిద్ధం చేసి, భద్రపరిచిన రాకెట్లు ఉన్న భవనాలను అతడి మరణానికి ముందు రోజు తమ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయని వెల్లడించింది. గాజా అంతటా ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా భూ, వైమానిక దాడులు కొనసాగుతున్నాయని పేర్కొంది. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి 61,700లపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ పౌరులకు ఆహార సరఫరా, ఇతర సహాయం అందకుండా ఇజ్రాయెల్ పలు సంస్థలను అడ్డుకుంటున్నట్లు ఆరోపించింది. ప్రజలకు తగిన సహాయం అందించాల్సిందిగా అంతర్జాతీయ సంస్థలను కోరింది. ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది.



## జనాభా సంక్షోభం.. దక్షిణ కొరియా 'సైన్యం'లో కలవరం!

**జనం పవర్, హైదరాబాద్ :**



దక్షిణ కొరియా సైనిక శక్తి గత ఆరేళ్లలో 20శాతం తగ్గినట్లు అక్కడి రక్షణశాఖ తాజా నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యంత తక్కువ జననాల రేటు ఉన్న దేశంలో సైనిక సేవల కోసం నమోదు చేసుకుంటున్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోందని తెలిపింది. సైనిక సేవలందించే వారి సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టడం అధికారుల సంఖ్యలోనూ తగ్గుదలకు కారణమవుతోందని రక్షణశాఖ వెల్లడించింది. తద్వారా కార్యకలాపాల నిర్వహణ ఇబ్బందిగా మారినట్లు అభిప్రాయపడింది.
దక్షిణ కొరియా సైన్యంలో చేరేందుకు కనీస వయసు 20ఏళ్లు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో ఈ వయసున్న వారి సంఖ్య 201925 మధ్యకాలంలోనే 30శాతం తగ్గినట్లు అంచనా. 2000 మొదట్లో సైన్యం సంఖ్య 6.9లక్షలుగా ఉండగా ప్రస్తుతం అది 4.5లక్షలకు తగ్గింది. గడిచిన ఆరేళ్లలోనే సైన్యంలో 20శాతం (దాదాపు 1.3లక్షలు) క్షీణత కనిపించింది. 2019లో ఈ సంఖ్య 5.63లక్షలుగా ఉంది. అదే ఉత్తర కొరియాకు మాత్రం భారీ సైనిక శక్తి ఉంది. రక్షణశాఖ వివరాల ప్రకారం.. 2022లో కిమ్ దాదాపు 12లక్షల సైన్యాన్ని కలిగి ఉన్నట్లు అంచనా. ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాలను పెంచుకోవడంతోపాటు అమెరికాతో కలిసి పని చేస్తున్న దక్షిణ కొరియా.. ఏటా భారీ స్థాయిలో (2025లో 33 బిలియన్ పౌండ్లు) కేటాయింపులు చేస్తోంది. మరోవైపు ప్రపంచంలో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతున్న దేశాల్లో దక్షిణ కొరియా ఒకటి. 2024లో ఇక్కడ జననాల రేటు 0.75శాతంగా ఉంది. 2020లో 5.1కోట్ల జనాభా ఉండగా, 2072 నాటికి 3.6కోట్లకు పడిపోనున్నట్లు అంచనా.



## ఆర్టీసీ బస్సు, లారీ ఢీ.. 30 మందికి గాయాలు

**జనం పవర్, హైదరాబాద్ :**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది (Crime News). జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ఈ ఘటనలో 30 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు

# తెలంగాణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం







తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో ప్రముఖులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారు. గోల్కొండకోటలో సీఎం రేవంత్‌రెడ్డి జెండాను ఎగురవేశారు.







# రైతుల విషయంలో రాజీ పడలేదు

- రుణమాఫీతో దేశంలోనే కొత్త చరిత్ర సృష్టించాం
- పేదల ఆహార భద్రతకు సన్న బియ్యంతో భరోసా
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**జనం పవర్, కరీంనగర్, ఆగస్టు 15:** ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా, రైతుల విషయంలో రాజీ పడలేదని, రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో, పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈసందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడు తూ, గత ఏడాది ఆగస్టు15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి, రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేయడం ద్వారా దేశంలోనే కొత్త చరిత్ర తిరగరాశామని తెలిపారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12వేల పెట్టుబడి సాయం ప్రకటించి, పరిమితులు లేకుండా ప్రతి రైతుకు తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేలకోట్లు వారి ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీనిప్రారంభించి 13వేల కోట్ల రూపాయల వ్య యంతో 3.10కోట్ల మందికి సన్నబియ్యం అందజేస్తూ వస్తోందన్నారు.ప్రజలకు ఈ ఏడాది జూలై 14 నుంచి నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు.
మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలు రూ.6790 కోట్లు ఆదా చేసుకోగలిగారని తెలిపారు. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం రూ.46,689 కోట్లు సమకూర్చిందన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. 20 నెలల కాల వ్యవధిలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.
మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో లక్షా 57 వేల 120 మంది లబ్ధిదారులకు 6 లక్షల 33 వేల 737 గ్యాస్ సిలిండర్లను 500రూపాయలకే సరఫరా చేయడం జరిగిందని,ఇందుకు గాను రూ. 19 కోట్ల 59 లక్షల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తున్నామని, తద్వారా జిల్లాలో లక్షా 58 వేల875 సర్వీసులకు గాను రూ.6 కోట్ల 94 లక్షల 24వేలు ప్రభుత్వం చెల్లించిందన్నారు. రైతు కుటుంబాలకు 23 కోట్ల 45 లక్షల రూపాయల బీమా సొమ్మును అందజేసి ఆర్థిక చేయూత కల్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా జిల్లాలోని 12 వేల 483 వ్యవసాయ కూలీల కుటుంబాల ఖాతాల్లో 7 కోట్ల 48 లక్షల 98 వేల రూపాయలను జమ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఇంటి స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న 11వేల 575మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే 5 వేల 672 ఇండ్ల నిర్మాణం ప్రారంభమై వేగంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు.ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్నిరంగాల్లోనూ ముందు నిలిచేందుకు జిల్లా యంత్రాంగం బ్రిక్స్ టుబుక్స్, విద్యా వాహిని, వాయిస్ ఫర్ గర్ల్స్, కాన్షియెనసెస్ క్లబ్స్, టెడ్ ఎడ్ టాక్స్, బుధవారం బోధన, ఇంగ్లీష్ క్లబ్, విటమిన్ గార్డెన్స్ వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్నిరంగాల్లో ముందు వరసలో నిలుపుతున్నామన్నారు. ఈఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 2 వేల 58 స్వయం సహాయక సంఘాలకు 208.77 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీరుణాలను ఇప్పించడం జరిగిందన్నారు.813 స్వయం సహాయక సంఘాల్లోని 1946 మంది మహిళలకు 18.13 కోట్ల స్త్రీ నిధి రుణాలను మంజూరు చేశామని తెలిపారు. జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసు కుంటున్నామని, ఇందులో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో 274 స్వయం సహాయక సంఘాలకు స్టీల్ బ్యాంక్ కిట్స్, 340 హోటళ్లకు స్టీల్ గ్లాస్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 42 చిన్న తరహా పరిశ్రమలను 16 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పడం జరిగిందని, మరో 68 పరిశ్రమలకు అనుమతులను జారీ చేశామని, తద్వారా 755 మంది ఉపాధి పొంద గలిగారని చెప్పారు. వేడుకల్లో ఎమ్మెల్యేలు కపంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్‌అలాం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు పాల్గొన్నారు.

### సైగల భాషలో జాతీయ గీతం ఆలపించిన కలెక్టర్

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బధిర విద్యార్థులతో కలిసి సైగల భాషలో (సైన్ లాంగ్వేజ్) జాతీయ గీతాన్ని ఆలపించారు. దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థంచేసుకొనివారి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలోని అధికారులకు సైన్ లాంగ్వేజీ బేసిక్స్‌పై కలెక్టర్ శిక్షణ ఇప్పించారు. ఏడు రోజుల శిక్షణలో అధికారులు సైన్ లాంగ్వేజిలో బేసిక్స్ నేర్చుకున్నారు. తద్వారా బధిరుల విన్నపాలు సులభంగా అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కరించాలన్నది ఈశిక్షణ ఉద్దేశం. ఇందులో భాగంగా కలెక్టర్, అధికారులు, బధిరులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి సైన్ లాంగ్వేజిలో జాతీయ గీతం ఆలపించారు.



### కమిషనరేట్‌లో..

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో కమిషనరేట్ క్వార్టర్స్ వద్ద పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే, కమిషనరేట్ పరిపాలనా కార్యాలయం వద్ద అదనపు డిసిపి వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్, అదనపు డిసిపి గౌరవ వందనం స్వీక రించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌లోని పోలీసుఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## జనం పవర్, వాస్తవం ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జనం పవర్, రామడుగు, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రామడుగు మండలం కొక్కెర కుంట గ్రామంలోని జనం పవర్, వాస్తవం దినపత్రిక ఎడిషన్ కార్యాలయం వద్ద జాతీయ పతా కాన్ని జి.తిరుపతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జి తిరుపతి, గోదరి రవికుమార్ దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయులకు నివాళులు అర్పించారు. అనేక మంది త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నా మని చెప్పారు.మహనీయులను స్మరించుకోవడం అవసరమన్నారు. కార్యక్రమంలో జనం పవర్ డెస్క్, ప్రింటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, పెన్నుల పంపిణీ

**జనం పవర్, జమ్మికుంట, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ సదానందం జాతీయ జెండా ఎగురవేసి గీతాలాపన చేశారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంత చారి 39వ పుట్టిన రోజు సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్. పాఠశాలలో చదువుతున్న ఉత్తమ విద్యార్థులకు బహుమతులు పెన్నులు, నోట్‌బుక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు



**జనం పవర్, హుజూరాబాద్, ఆగస్టు 15:** వొడితల ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టినరోజు కావడం సంతోషంగా ఉందని, కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదన్నారు.హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లోమండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. సింగపూర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచిత అన్నదాన కార్యక్రమాలు ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## సంతోషిమాత ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

### పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



**జనం పవర్, కరీంనగర్, ఆగస్టు 15:** స్థానిక జ్యోతినగర్‌లోని సంతోషిమాత, పంచముఖ వినాయక,ఆంజనేయ స్వామి ఆలయాలలో కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు,రేఖ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ సంతోషి మాత ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు సంతోష్ మాత ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కాంగ్రెస్ నేత దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి ఈ ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవచూపాలని సూచించారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసయ్య, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, కోటగిరి భూమాగౌడ్, గంట శ్రీనివాస్ కళ్యాణి, మూల రవీందర్ రెడ్డి, గందె కల్పన,ఆకుల ఉదయ్, బట్టువర ప్రసాద్, అనంతుల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్‌గా అడిదెల మోహన్‌రెడ్డి

**జనం పవర్, జమ్మికుంట, ఆగస్టు 15:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్‌గా విధులు నిర్వహిస్తున్న అడిదెల మోహన్ రెడ్డి, 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కరీంనగర్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ హెల్త్ ఎడ్యుకేటర్‌గా అవార్డు ప్రశంసా పత్రంను అందుకున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సమయపాలన, మంచి క్రమశిక్షణతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రశంసా పత్రంను ప్రధానం చేశారు. ఉత్తమ అవార్డు రావడంపై డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ చందు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనాజవేరియా,వైద్యులు, వైద్యసిబ్బంది మోహన్ రెడ్డిని అభినందించినారు.

# ఘనంగా మువ్వన్నెల జెండావిష్కరణ








**జనం పవర్, కరీంనగర్, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శాతవాహన విశ్వ విద్యాలయంలోనిపరిపాలనా భవనంలోఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి ఉద్యోగులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి అదనపు అవసరాల కొరకు అమెరికా యాత్ర చేపట్టానని, ఇందుకోసం ప్రత్యేకంగా శాతవాహన ఎడ్యుకేషన్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. నిధులు కోసం రెండు వారాలపాటు అమెరికాలోని ఏడు రాష్ట్రాలను పర్యటించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓఎస్డీ డా.హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, డా.మనోహర్, డా. శ్రీరంగ ప్రసాద్, ఆచార్యవరప్రసాద్ వివిధ విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో...

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు సత్తు మల్లేశం,నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పత్తి మధుకర్ రెడ్డి, పులి అంజనేయులు గౌడ్, వెన్న రాజమల్లయ్య, బొబ్బిలివిక్టర్, ముస్తాక్అహ్మద్, సోహెల్, సయ్యద్ జమాలుద్దీన్, పర్వత మల్లేశం, అహమ్మద్ అలీ, గడప శ్రీనివాస్, అడపసాగర్, జిల్లోజు రాజు, వెన్నం రజిత రెడ్డి, దుండిగల మధు, పొన్నం మధు,మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, ముల్కల ప్రవీణ్, మునిగంటి అనిల్, నాగుల సతీష్,ఈశ్వరి, ములకల కవిత, సలీముద్దీన్, అహమ్మద్, స్వప్న శ్రీ, చాంద్, రాచర్ల పద్మ, తాళ్ల పెల్లి అంజయ్య గౌడ్, గోపు మల్లారెడ్డి, గంగుల దిలీప్‌లు పాల్గొన్నారు.

### సీపీఐ కార్యాలయంలో....

స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద జాతీయ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆవిష్కరించారు.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,బ్రామండ్ల పెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్,బీర్ల పద్మ, నాయకులు కసిబోజుల సంతోష్‌చారి, హేమంత్ కుమార్, అంబరీష్, సందీప్‌రెడ్డి, చిన్న సదాశివ,తిరుపతి రెడ్డి, సాంబయ్య, సదానందం,సంపత్,భిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా కార్యాలయంలో...

కొత్తపల్లిలోని ప్రజాకార్యాలయంలో కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమహానీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

### ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం ఆధ్వర్యంలో...

**హుజూరాబాద్ :** శ్రీవిఘ్నేశ్వర ఆర్ఎంపీ, పిఎంపి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హుజూరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కన్నెబోయిన తిరుపతి, రామ రాజు, గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి,సంగెం ఐలయ్య, వెం కట్, మండల్ రమణ చారి,ధనుంజయ, పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ కార్యాలయంలో..

స్థానిక ఎంపీ కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ముఖ్యంగా తిరంగాయాత్రలు, మహనీయుల విగ్రహాల శుద్ధి, ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసే కార్య క్రమాలు విజయవంతంగా జరిగాయన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ మేయర్ సునీల్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేష్ , కొట్టే మురళి కృష్ణ, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు పుప్పాల రఘు, దండు కొమురయ్య , గుజ్జ శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, సుధాకర్, వాసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### టీఎన్జీవోల ఆధ్వర్యంలో...

టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యాలయం ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కించారు. అనంతరం పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై అనాలిటిక్స్ ఇండియా మ్యాగజిన్ ప్రకటించిన "ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లుఎన్షియల్ పీపుల్ 2025" జాబితాలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు చోటు దక్కడం పట్ల అభినందనలు తెలుపుతూ, టీఎన్జీవో ఆధ్వర్యంలో తయారు చేసిన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, సంగెం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, నాగుల నరసింహస్వామి,గూడ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు, విజయ్ సర్దార్, హర్మేందర్ సింగ్, గంగారపు రమేష్, ప్రసాద్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, శారద, సరిత, హరిప్రియ, శైలజ, లత ,దివ్య, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, శ్రీమాన్, నాగరాజు, రాజేశ్వరరావు, కొండయ్య, తిరుమల్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేశవరెడ్డి, లింగయ్య, మోసం అంజయ్య శంషోద్దీన్, అజ్గర్, వెంకట్ రెడ్డి, జగన్ గౌడ్, విజయ్ పాల్ రెడ్డి, లవకుమార్, కరుణాకర్, నారాయణ, శ్రీధర్, ఈశ్వర్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం అభివృద్ధికి పెద్దపీట

- పంటలకు పుష్కలంగా సాగు నీరే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- ప్రగతి మైదాన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని బర్లిఫిట్ ఏరియాలో ఉన్న ప్రగతి మైదానంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. సాగునీటి ప్రాజెక్టులు రైతు భరోసా రైతు భీమా రుణ మాఫీ పథకాలతో రైతు రాజ్యంగా మార్చామని పేర్కొన్నారు. ఒక లక్షా78 వేల 380 మంది రైతులకు 318 కోట్ల 69 లక్షలు రైతు భరోసా పథకంలో రైతు ఖాతాల్లో జమ చేసినట్లుగా చెప్పారు. రైతు బీమాలో వార్షిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ ఒక లక్షా 8 వేల 223 మంది రైతులకు భీమా చేయగా మరణించిన 698 రైతు కుటుంబాలకు 5 లక్షల చొప్పున 34 కోట్ల 90 లక్షలు ఆర్థిక సాయం అందించినట్లుగా తెలిపారు. రైతు రుణమాఫీ పథకంలో 63 వేల 614 మంది రైతులకు 455 కోట్ల 33 లక్షలు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ కోకో సాగులో యావత్ తెలంగాణకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హబ్ గా మారిందన్నారు. జిల్లాలో 75 వేల 920 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం బీసీ ఇతర రైతులకు 90 శాతం సేద్య పరికరాలపై రాయితీ అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఆరు వ్యవసాయ మార్కెట్ ల పరిధిలో 34 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 19 గోదాములు నిర్మించామని తెలిపారు. లక్ష్మీ దేవిపల్లి మార్కెట్‌లో పత్తి మిరప కందులు జొన్నలు పెసర్లు కొనుగోళ్లు చేయడంతో రైతులకు మేలు జరిగింద న్నారు.

సిరులు తల్లి సింగరేణి పాల్వంచ కే టీ పీ ఎస్ హెవీ వాటర్ ప్లాంట్ వెలుగులు ఇచ్చే ఎన్నో పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఐ.టీ.సీ పేపర్ కర్మాగారం పరిశ్రమతో అనేకమందికి ఉపాధి లభించిందన్నారు. గోదారమ్మ కిన్నెరసాని పర వళ్ళతో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అత్యధిక అటవీ విస్తీర్ణంతో ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా తెలంగాణగా ఏకో టూరిజం కేరాఫ్ గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టును గత ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలిపారు. పెండింగ్ పనులు కోసం సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గోదావరి కృష్ణ నదుల అనుసంధానంగా రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవం చేసినట్లుగా తెలిపారు.

దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెంలో ఏర్పాటు చేసామని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి 34 కోట్లు మంజూరు చేశారని వివరించారు. గోదావరి వరదలకు అడ్డుకట్టగా కరకట్ట విస్తరణ పనులు సాగుతున్నాయని భద్రాచలం వద్ద గోదావరి పై రెండో బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. పాండురంగాపురం నుంచి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ మంజూరు కాగా భక్తులు సౌకర్యార్థం సారపాక వరకు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లుగా చెప్పారు. కొత్తగూడెం నుంచి కిరండోల్ రైల్వే కనెక్టివిటీతో భద్రాచలం రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంతో పాటు ఎకో టూరిజంకు రైల్వే కనెక్టివిటీ కీలకం అన్నారు. ఆదివాసుల చరిత్ర సంస్కృతి నాగరికత సమాజానికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియం భద్రాచలంలో ఏర్పాటు జరిగిందన్నారు.

భూ సేకరణ చేసి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అడుగులు వేస్తు న్నామని చెప్పారు. అశ్వారావు పేటలో కొబ్బరి పరిశోధన కేంద్రం, కొత్తగూడెంలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పా టుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ప్రతిపాదన చేసి నట్లుగా తుమ్మల తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు తాను చాలా సంతోషపడుతున్నట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనం పవర్, హనుమకొండ, ఆగస్టు 15:** హనుమకొండ జిల్లా సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎం. రంజిత్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగం, కష్టసాధ్యమైన పోరాటం వల్లనే మనకు ఈ రోజు స్వేచ్ఛా జీవనం లభించిందని గుర్తుచేశారు. పోలీసు సిబ్బంది దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బండౌవతపురంలో స్వాతంత్ర్య వేడుకలు



**జనం పవర్, వర్ధన్నపేట, ఆగస్టు 15:** మండలంలోని బండౌవతపురంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మరుపట్ల వేణు ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మరుపట్ల అంజయ్య, మారపల్లి నర్సయ్య, మరుపట్ల మస్తాన్, మరుపట్ల శ్రీను, మరుపట్ల బాబు, మరుపట్ల సాయిలు, మంద గణేష్, మంద అమరేందర్, తాటికాయల వివేకానంద, మారపల్లి వంశీ, మంద బిక్షపతి, క్రాంతి కుమార్, బిరు రాజు, షేక్ పాషా, అజీమ్, నవీన్, సుధాకర్, రాజు, బాబు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**జనం పవర్, బెజ్జంకి, ఆగస్టు 15:** బెజ్జంకి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 79వ స్వాతంత్ర దినోత్సవాల వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కడవెరుగు ప్రవీణ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ బి సౌజన్య, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ మహతి లక్ష్మిలు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవి ష్కరించారు. పలు గ్రామాలలోని గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జెండాను ఆవిష్కరించారు. చిలాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని విదా ్యర్థులు అమర జవాన్ వేషధారణలో జాతీయ గీతాలతో చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనం పవర్, జుక్కల్ ఆగస్టు 15:** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. బిచ్కుంద మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో సీఐ రవికుమార్, ఎస్సై మోహన్ రెడ్డిలు, తహసిల్దార్ ఆఫీస్ లో ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ హయ్యూం,సొసైటీ కార్యాలయంలో చైర్మన్ బాలాజీ (బాలు),ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడు కలను జరిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, జెండా ఎగరవేశారు. బిజెపి మండల అధ్యక్షుడు శెట్టిపల్లి విష్ణు, ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం ఎగరవేశారు. భారతమాత పిలుపుకి సమాధానం. జెండా ఎగరడం కాదు – ఆది ఆత్మ గర్జన భారతమా, నీ గౌరవం కోసం శపథం. ఎందరో మహను బావుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్రం. భారత్ మాత కీ జై అంటూ నినాదాలు చేస్తూ బిచ్కుంద మండల కేంద్రంలోని పురవీధుల గుండా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరారు.



# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని ఈ పరిస్థితిని అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరు వ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరి చేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని తొంబై శాతం దేశ సంపద పదిమంది బకాసురుల చేతిలో మగ్గుతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్య వర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీని వాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, యాంత్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్య నారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**నిమ్మలగూడెం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** స్వాతంత్ర సమరంలో అమరులైన త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. గాంధీ అంబేద్కర్ నెహ్రూ వల్లభాయ్ పటేల్ బాల గంగాధర్ తిలక్ లాల్ బహదూర్ శాస్త్రి అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ ఆజాద్ చంద్రశేఖర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు త్యాగధనులు తమ జీవితాలను పణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడి లాఠీ దెబ్బలు తిని జైళ్లల్లో మగ్గి తమ ప్రాణాలను సైతం ధారపోసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి మనకు స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టడంలో అమరులైన త్యాగదనుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యా ర్థులకు రన్నింగ్ మ్యూజికల్ చైర్ పాటలు స్కిప్పింగ్ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రధానోపాధ్యాయులు సొంత సౌజ న్యంతో బహుమతులను అందజేశారు. తరగతిలో క్రమశిక్షణను ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యా ర్థులకు కూడా బహుమతులను అందజేశారు. మాజీ ఎంపీ టీసీ సభ్యులు తుంపురు రాములు, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్‌తోపాటు, అంగన్వాడి టీచర్ ప్రమీల, ఆశ వర్కర్ బండి సరోజ, గ్రామ పెద్దలు బడుగు నాగేశ్వరరావు, బండి రమేష్, ఉప్పర్ల వెంకటి, బరగడి అరుణ, బరగడి లక్ష్మి, బరగడి మణి, పాలకుర్తి వెంకట లక్ష్మణరావు, పాలకుర్తి జోగారావు, బండి పుల్లమ్మ, మేదరి గోపి, ఉప్పర్ల హుస్సేన్, తుంపురు పద్మ, బరగడి స్వామి పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం ఎం.షాలేం రాజు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్ఈడబ్ల్యూ ఏ అధ్యక్షురాలు జి.మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఉపేందర్ బాబు, ఎస్.ఓ. టు జిఎం.జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజీఎం(ఫైనాన్స్) కే.హన సమలత, ఏజీఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జివి.మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.శ్రీ రమేష్, ఏజెంట్ రామ్ భరోస మహాతో పాటు వివిధ విభాగాల అధిపతులు, పర్సనల్ డిపార్టుమెంట్ సిబ్బంది, ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణను గొప్ప ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15: 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐడీఓసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్నసంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాలపై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరయ్యారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాలోని మెప్మా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమమార్కులు సాధించిన పదోతరగతి,ఇంటర్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.పదివేల చెక్కును అందజేశారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది.13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. జిల్లాలో కొత్తగా 17,490 రేషన్ కార్డులను జారీచేయడం జరిగింది. ప్రస్తుతం వున్న కార్డుల్లో కొత్తగా 29,858 మందిని చేర్చడం జరిగింది. ఏప్రిల్ నెలనుండి దొడ్డు బియ్యానికి బదులుగా సన్న రకం బియ్యాన్ని రేషన్ కార్డుల్లో ఉన్న ప్రతిసభ్యునికి అందచేయడం జరుగుతుంది. గత ఏడాది ఆగస్టు 15న రైతు రుణ మాఫీకి ఈప్రభుత్వం శ్రీకారంచుట్టింది. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణ మాఫీ చేసింది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60వేల 545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.

ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. జిల్లాలో యాసంగి సీజన్‌కు 1,75,869 మంది రైతులకు రూ.205.9 కోట్లను వారి ఖాతాలలో జమచేయడం జరిగింది.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకుఉచితవిద్యుత్ అందిస్తున్నాం.దీనికోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్ సంస్థలకు చెల్లిస్తు న్నాం. జిల్లాలో వ్యవసాయ ఇతర రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు జిల్లాలో కొత్తగా 29, 33/11 కెవి ఉపకేంద్రాలను రూ.45.43 కోట్ల వ్యయంతో పని ప్రారంభించబడి పూరోగతిలో ఉన్నాయి. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. జిల్లాలో 6,538 మంది లబ్దిదారులను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో 52% ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. గ్రౌండింగ్ లో మన జిల్లా రాష్ట్రంలో 10 స్థానంలో ఉండేటట్లు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నాను.

ఆరోగ్యశ్రీ ప్రభుత్వానికి కీలకమైన స్కీం. బాధ్యతలు స్వీక రించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నేటివరకు 14 వేల 484 మంది లబ్ధిదారులకు 36 కోట్ల 59 లక్షల రూపాయలను ఖర్చు చేయ దం జరిగింది.27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యాకళాశాలలు నిర్మిస్తున్నాం. మహాలక్ష్మి పథకంతో ఇటీవల 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి సాధన ఈ ప్రభు త్వం వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 84వేల 934 మందికి గాను 2లక్షల 34వేల 879 సిలిండర్లను పంపిణీ చేసి రూ.6.56కోట్ల లబ్ది చేకూర్చడం జరిగింది. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 2025-26 సంవత్సరానికి గాను ఇప్పటివరకు 62కోట్ల 21లక్షల రుణాలను అందించడం జరిగింది. 20 నెలల కాలంలో దాదాపు 60వేల ఉద్యోగాలు భర్తీ యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడదు. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది. 'తెలంగాణ రైజింగ్ 2047' తో వేగంగా అభివృద్ధి 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ చేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్ప దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య సాధనగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి



**ఎస్పీ రావుల గిరిధర్**

జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15 : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులనుస్మరించుకున్నారు.అనంతరం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వర రావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వర్ రావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సిఐ,కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,సిసిఎస్ సిఐ, రవి పాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

జనం పవర్, మాదుగులపల్లి, ఆగస్టు 15: మాదుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు ప్రతిభావంతుల విద్యార్థులను గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి ప్రోత్సహించారు.మొదటి బహుమతి రూ.2,500,రెండవ బహుమతి రూ.1,500, మూడవ బహుమతిరూ. 1,000 నగదు బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరింత కృషి చేసిఉన్నత స్థానాలు చేరుకోవాలన్నారు.గ్రామపెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

**బొమ్మకల్లులో...**

మాదుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బొమ్మ కంటి గణేష్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15 : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేశారు. పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. జిల్లాలో పదవ తరగతి ఫలితాలను ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను, ఇంటర్మీడియట్ లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో సన్మానించారు. వివిధ పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలపై చేసిన నృత్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణ మాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదుఅని. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం అని అన్నారు.ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16 న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్‌గైక్వాడ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి , నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, అచ్చంపేటశాసనసభ్యులు వంశీ కృష్ణ, జిల్లా అధికారులు, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు ఎత్తం వరుణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీని తొలగించలేరు

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ**

జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15 : బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 79 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో జిల్లా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన భారీ తిరంగా ర్యాలీ వివేకానంద చౌరస్తా రాజీవ్ చౌక్ బస్ డిపో రోడ్ నుండి గంజి రోడ్ మీదుగా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ర్యాలీని ముగించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చిరస్మాయిగా నిలిచిపోతారని 2029 నాటికి కాంగ్రెస్ అంతరించిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం,చిత్తారి ప్రభాకర్,పి అలివేలమ్మ, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, బండారుకుమారస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, జె.బి వెంకట్, సుమిత్రమ్మ, కేతూరి బుద్దన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్‌గౌడ్, వారణాసి కల్పనత పాధ్యక్షులు గోర్ల బాబురావు,మొరార్జీ నాయక్, జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్,కాటమోని కృష్ణ గౌడ్, వనపర్తి జిల్లా మీడియా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్,కార్యాలయ కార్యదర్శి కుమార్, వెంకటేష్ నాయుడు,సుగూరు లక్ష్మీ, సుగురు రాములు, పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

జనం పవర్, మాదుగులపల్లి, ఆగస్టు 15: 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జానిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులతో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం మాదుగులపల్లి మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించి,మండల రైతులను సన్మానించడం జరిగింది .అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పల్లాటి వెంకట్ రెడ్డి గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మ కంటి నరసింహ, యువ మోర్చా జిల్లా నాయకులు కడియం సైదులు, మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, ఇంచిరా, మండల నాయకులు దశరథ, గురుస్వామి, ఆవుల చంటి, కృష్ణారెడ్డి, ప్రభాకర్, రామిరెడ్డి,కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షుడు సాయి రెడ్డి ,మహేష్ ,సైదులు, కోటేష్ ,వెంకన్న, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సామగ్రిని అందజేసిన పూర్వ విద్యార్థులు

జనం పవర్, వనపర్తి,ఆగస్టు 15 : చిన్నంబావి మండల పరిధి లోని బెక్కెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం నాడు 2004-2005 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు, బెంచీలను, వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని, గతం లో పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాలకు కొంత సామగ్రిని వితరణగా ఇవ్వాలని సామాగ్రిని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం విజయవర్ధిని, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు రవి, రమేష్, నరేష్, సురేష్, రవి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15: వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను విముక్తి చేసి సాగునీటి ప్రాజెక్టులు, వైద్య,విద్యా రంగాలలో సుస్థిర అభివృద్ధిని చేసి చూపెట్టింది కేసిఆర్‌ని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి పోచంపాడు ప్రాజెక్టు కింద మిగిలిపోయిన ఆయకట్టుకు,ఉత్తర తెలంగాణకు సాగునీళ్లు అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణను సస్యశామలం చేశామని నిరంజన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గంధం. పరంజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు, మాణిక్యం, వనం.రాములు,బాలరాజు,కర్రెస్వామి,దిలీప్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, జాత్యనాయక్,వేణు నాయుడు,మాజీ కౌన్సిలర్లుకాగితాల.లక్ష్మీనారాయణ, బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, కంచ. రవి, గులాం ఖాదర్ ఖాన్, ఎల్లారెడ్డి,ఎద్దుల.సాయికుమార్,ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్.రహీమ్ పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవా కార్యక్రమాలకు గుర్తింపు

జనం పవర్, వనపర్తి, ఆగస్టు 15: వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది.నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ రక్తనిధి కేంద్రానికి అందించి ఆపదలో ఉన్న వారికి సమయానికి రక్తం అందించడం. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం. డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించ దానికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా నిస్వార్థ ఆర్గనైజేషన్ ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జనం పవర్, వనపర్తి ఆగస్టు 15: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నందు జాతీయ పతాకా అవిష్కరణ చేశారు. అనంతరం అధ్యక్షులు అయినటువంటి బి భాస్కరాచారి కి వనపర్తి విశ్రాంత ఉద్యోగుల గౌరవాధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ స్వతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందినప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుంది ని అన్నారు. అనంతరం రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ చారి మాట్లాడుతూ రాబోయే దినాల్లో మనకు రావలసిన సదుపాయాలను యాజమాన్యంతో సామరస్యంగా పొందేందుకు ప్రయత్నం చేస్తాం ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగులు అనుభవిస్తున్న ప్రతిది ఉద్యోగుల అసోసియేషన్ సాధించుకున్నదే.జాతీయ పతాకా విష్కరణకు విచ్చేసిన మాజీమున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగరం తిరుమల్, కృష్ణ, విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి రాఘవ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జనం పవర్, మంచిర్యాల, ఆగస్టు 15:** మంచిర్యాల జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను కలెక్టర్ దీపక్ కుమార్ ఎగురవేశారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన ఆట పాటలు ఆథితులను అలరించాయి. అనంతరం జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాలలో పనిచేస్తున్నటువంటి వారిని ప్రోత్సాహకంగా మెమోంటోలను అందించి అభినందించారు. చదువులో ప్రతిభ కనబర్చిన వారికి 10,000 వేల రూపాయల చెక్కులను అందించి ప్రోత్సహించారు. మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రే మ్ సాగర్‌రావు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

**బెల్లంపల్లిలో...** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ కార్యాలయం, సుభాష్‌నగర్ బస్తీ,కన్నాల బస్తీ, కాల్ టెక్స్, భవిత డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జాతీయ జెండాలనుఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, ఏఎంసి వద్ద గడ్డం వెంకటస్వామి (కాకా) విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్‌జిల్లా ప్రధాన కార్య దర్శి గెల్లి జయరాం యాదవ్, కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి తదితరులు పాల్గొన్నారు. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా జరుపుకున్నారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టులో సివిల్ జడ్జి జె.ముఖేష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తన్నీరు రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవేందర్, బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ శ్రీనివాసరావు, బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సిహెచ్ కిరణ్ కుమార్, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్న, బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రనిలు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**జన్నారంలో...**జన్నారం పట్టణంలోని ఎమ్మార్వో ఎమ్మార్వో క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో రాజా మనోహర్ రెడ్డి శుక్రవారం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, మాట్లాడుతూ. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే భారతదేశ స్వాతంత్రం అని కొనియాడారు. మహనీయుల సేవలను గుర్తు చేసుకోవాలని నేటి తరానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలానికి సంబంధించిన అధికారులు, మండల నాయకులు, పత్రిక, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ పిడిఎఫ్ మిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

### కొత్తపేట వాసికి ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డు

జన్నారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మాలావత్ అనిల్ కుమార్, ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ ఉత్తమ అవార్డును ఆషిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్వర దోత్రే, డిఆర్డిఓ చేతుల మీదుగా అందుకున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలనీ ప్రతీ ఒక్కరు ఓర్పు సహనంతో పనులను చేసుకోవాలని అన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులు పొందాలని సూచించారు.

### ఐక్యత ర్యాలీతో విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన

**రామగిరి:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుపాఠశాల అధికారులు కలిసి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా, ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గుర్తిస్తూ స్థానిక మార్కెట్ రోడ్ నుండి పాఠశాల వరకు100 జాతీయ పతాకాలు 10 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో 500 మంది విద్యార్థులు పాల్గొని ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తి, జాతీయ ఐక్యతను మరింత పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.

### జైపూర్ ఎంపీడీఓకు ప్రశంస పత్రం

**జైపూర్:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల ఎంపీడీఓ విధులు నిర్వహిస్తున్న గుర్రం సత్యనారాయణ మంచిర్యాల జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికనైనందుకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం తీసుకున్నారు.

### గద్దె కూల్చిన ప్రదేశంలో జెండావిష్కరణ

జైపూర్ మండల కేంద్రంలో జాతీయ జెండా గద్దె కూల్చివేత వివాదంమధ్య, అదేప్రదేశంలో మహిళా సంఘ సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వెన్నెల వివో గ్రామ సమాఖ్య సంఘం భూమిలో, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘ సభ్యులు జాతీయ జెండా ఎగరేయడానికి గద్దె నిర్మించారు. అయితే, ఆ భూమి తమదేనని ప్రకటిస్తూ గోదావరిఖని ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా గద్దెను కూల్చివేసినట్లు సంఘం సభ్యులు ఆరోపించారు.ఈ పరిణామంపై వెనుకడుగు వేయకుండా, సంఘ సభ్యులు అదే ప్రదేశంలోనే పలు శాఖల అధికారులు, అధికార–విపక్ష పార్టీల నాయకుల సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వడం మన అందరి బాధ్యత. గద్దె కూల్చివేత అవమానకమైనప్పటికీ అదే ప్రదేశంలో జెండాను రెపరెపలాడించడం ద్వారా దేశభక్తిని చాటుకున్నాం అని మహిళా సంఘ సభ్యులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో వివో సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీతా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ గుండు తిరుపతి, ఐకెపి ఎపి ఎం సంతోష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు అంబాల రవి, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, అంబాల సంపత్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## అంకుర ఆవిష్కర్తలకు ఐడి కార్డుల ప్రధానం



**జనం పవర్, కరీంనగర్, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) 18 మంది గ్రామీణ ఆవిష్కర్తలను సత్క రించింది. ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ఇన్నోవేటర్ ఐడి కార్డులు అందించారు. వీరు తమ ఆలోచనలను అంకుర సంస్థలుగా మార్చి, సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపిన తీరును కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి, టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ పాల్గొన్నారు. ఈ గుర్తింపు కార్డులు ఇన్నోవేటర్లకు ప్రత్యేక గుర్తింపుని తెస్తాయని, తద్వారా వారు జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, సంస్థలు, మార్కెట్ అవకాశాలను సులభంగా పొంద వచ్చునని తెలిపారు. వారి ఎదుగుదలకు, భవిష్యత్తు విజయాలకు తోడ్పడతాయని చెప్పారు. తమ సృజనాత్మక ఆలోచనలను విజయవంతమైన, ఆదాయం తెచ్చే సంస్థలుగా మార్చిన 18 మంది ఇన్నోవేటర్లను ఐడి కార్డుల బహుకరణకు ఎంపిక చేశారు. వారి ప్రయత్నాల ద్వారా మొత్తం రూ. 20 కోట్లకు పైగా ఆదాయం సమకూ రింది. ఇది వారి శ్రమకు, తెలివితేటలకు నిదర్శనం.వారి ప్రయాణంలో కీలక పాత్ర పోషించి, వారి కార్యకలాపాలను విస్తరించడానికి టీజీఐసీ రూ. 1.75 కోట్లకు పైగా నిధులు సమకూర్చింది.సాధారణ గుర్తింపు కార్డుగా కాకుండా, ఈకార్డులు కొత్త స్థాయి మద్దతు, గుర్తింపునకు మార్గదర్శిగా ఉపయోగపడతాయి.రాష్ట్ర జాతీయ ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. ఈ కార్డుల ద్వారా సంభావ్య పెట్టుబడిదారులు, సహ కారులు, కస్టమర్లను పరిచయం చేసుకునే అవకాశం లభిస్తుంది, తద్వారా వారు తమ మార్కెట్‌ను విస్తరించుకోవచ్చు.ఈ సందర్భంగా టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీ మ్ మాట్లాడుతూ, "తమ లక్ష్యం ఎల్లప్పుడూ ప్రతి స్థాయిలోనూ ఇన్నోవేటర్లను ప్రోత్సహించడమే అన్నారు. ఈ ఐడి కార్డులు వారి సామర్థ్యంపై తమ నమ్మకానికి, వారికి కొత్త అవకాశాలను తెరిచేందుకు చిహ్నంగా నిలుస్తాయని అన్నారు.కొత్తగా ప్రధానం చేసిన ఇన్నోవేటర్ ఐడి కార్డులు, గ్రాస్‌రూట్‌ఇన్నోవేటర్లకు అధికారిక గుర్తింపునిచ్చి, పెద్ద స్థాయిలో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలను అందించడంలో ఒక ముఖ్యమైన ముంద డుగు. ఈప్రత్యేక గుర్తింపు ద్వారా టీజీఐసీ ఈ వ్యవస్థాపకులకు మార్కెట్‌లో మార్గ నిర్దేశం చేసి, వివిధ వేదికలలో గుర్తింపు పొందేందుకు తోడ్పడడం లక్ష్యంగా పెట్టుకుంది.

## క్రీడల్లో గెలుపు ఓటమి సహజం



**జనం పవర్, బెల్లంపల్లి, ఆగస్టు 15:** క్రీడల్లో గెలుపోటములు సహజంగా స్వీకరించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పట్టణంలోని మురళి క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్‌లో జరుగుతున్న రెండు రోజుల క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని జాతీయ స్థాయిలో జిల్లా, పట్టణాలకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆటలో గెలుపోటములను సహజంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు.

## జమ్మికుంటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనం పవర్, జమ్మికుంట, ఆగస్టు 15:** 79వ స్వాంతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ వెంకట్ రెడ్డి, కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బంది, విద్యార్థులతో జాతీయ గీతం ఆలపించారు. జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ అయాజ్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కమీషనర్‌తో కార్యాలయం సిబ్బంది జాతీయ గీతం ఆలపించి జెండాకు సెల్యూట్ చేసారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావులు జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపిస్తూ వందనం సమర్పించారు. ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. పట్టణంలోని వర్తక సంఘం ఆవరణలో అయిత మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతం ఆలపించి అమర వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని తెలిపారు. అర్ధిదారుల సంఘం, దాద్వాయి సంఘం, హమాలీ సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మూడు సంఘాల జెండాలను ఎగరవేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేసారు. లి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మార్కెట్ కార్యదర్శి మల్లేషం, డైరెక్టర్‌లు కార్యాలయం సిబ్బంది అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరంమార్కెట్ ఆవరణలో ఒడితల ప్రణవ్ బాబు పుట్టి నరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు.

## వికసిత్ భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి




**జనం పవర్, మంచిర్యాల, ఆగస్టు 15:** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొనరు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలని రఘునాథ్ పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేం ద్ర మోదీ వికసిత్ భారత్ దిశగా గత 11 సంవత్సరాలుగా దేశం కోసం పని చేస్తున్నారని అన్నారు. భారతదేశ పౌరులుగా మనమందరము కూడా దేశాన్ని ముందుకు తీసుకు రావడంలో భాగస్వామ్యం కావాలని కోరారు భారతదేశ ప్రజలు అన్ని విధాలుగా చదువు, పరిశ్రమకు రంగాల్లో ఉన్నత స్థాయిలో ఎదగడం కోసం బిజెపి ప్రభుత్వము అనేక కార్యక్రమాలను చేపడుతుందని వాటన్నింటినీ భారతదేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రఘునాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, మోట పలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, బొలిశెట్టి అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్ పంపిణీ



**జనం పవర్, జైపూర్, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జైపూర్ మండలంలోని పౌనూరు గ్రామ పంచాయతీలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు లలిత జాతీయ జెండా ఎగురవేసి గీతాలాపన చేసారు. గాంధీజీ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పౌనూరు గ్రామపంచాయతీలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, విద్యార్థినిలకు మంచిర్యాల టీచర్స్ సంఘం. మానవ సేవాసమితి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు వాటర్ బాటిల్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యా యురాలు, అంగన్వాడీ టీచర్ ఆయా స్కూ ల్ వర్కర్, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీఅధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అవసరం మేరకే యూరియా కొనుగోళ్లు చేయాలి



**జనం పవర్, పెద్దపల్లి ఆగస్టు 15:** ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూరియా పంపిణీపై వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన, యూరియాను ముందస్తుగా నిల్వచేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని మండల విస్తరణ వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు తగిన మోతాదులో ఉన్నందున రైతులు ఆందోళన చెందవద్దని, గ్రామాల పర్యటనల్లో అధికారులు ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ఒకే వ్యక్తి తరచూ యూరియా కొనుగోలు చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి ఎరువు అందేలా చూడాలని ఆదేశించారు. కొంత మంది ఎరువుల డీలర్లు బంధుమిత్రులకు అధికంగా యూరియా విక్రయిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి. అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసమే...

**జనం పవర్, జన్నారం, ఆగస్టు 15:** పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం కోసం, విద్యార్థులను రేపటి తరం నిజమైన నాయకులుగా తీర్చిదిద్దడం, అందులో భాగంగ స్కూళ్లో నాయకులను హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్లు, ఇంచార్జీ లను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించే కార్యక్రమంలో భాగంగా 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున జన్నారం శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవి స్వీకరణ కార్యక్రమం (ఇన్వెస్టిచర్ సెరెమనీ) ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులు కె.గీత మేడం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తోట లచ్చన్న, అంజిత్‌రావు, అదేవిధంగా పాఠశాల చైర్మన్ జక్కు భూమేష్ , స్కూల్ డైరెక్టర్ వి. రాజేందర్ , ప్రిన్సిపాల్ సతీష్ , కోవి డైరెక్టర్ శశి, ఇందులో భాగంగా విచ్చేసిన కె.గీతా మాట్లాడుతూ ప్రిన్సిపాల్ ఇలాంటి ఒకమంచి కార్యక్రమాన్ని విద్యార్థుల కోసం తీసుకురావడం చాలా గర్వంగా ఉందని, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను, నాయకత్వాన్ని అందిస్తున్న శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్ ను అభినందించారు.

## రాజన్న సేవలో దసరా సినిమా డైరెక్టర్

**వేములవాడ, ఆగస్టు 15:** దక్షిణ కాశీగా ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేద పండితులు వారిని ఆశీర్వదించి వారికి ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి ప్రసాదం అందజేశారు. మీడియాతో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ.. హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని, అది పూర్తికాగానే మెగాస్టార్ చిరంజీవితో సినిమా ఉందన్నారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని సంవత్సరానికి రెండు సార్లు దర్శించుకుంటానని అన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి కొండా సురేఖ






**జనం పవర్, హనుమకొండ, ఆగష్టు 15:** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ వాహనంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కవులు, కళాకారులకు మంత్రి సురేఖ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చదివారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు దేశభక్తి గీతాలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలిచిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులకు పదివేల చొప్పున ఎనిమిది మంది విద్యార్థులకు 80 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులు అందజేశారు. విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం తో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉత్తమ పనితీరుకుగాను ప్రశంసా పత్రాలను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ చేనేత- టెస్కో, వ్యవసాయ, గృహ నిర్మాణ, మత్స్య, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు వ్యవసాయ పరికరాలను ప్రదర్శించగా మంత్రి, కలెక్టర్, సిపి, వాటిని తిలకించారు. మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విదేశీ విద్య నిధి పథకం కింద ముగ్గురు విద్యార్థులకు విదేశీ విద్య, విమాన యాన ఖర్చులు సహా రూ. 61.71 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా స్వాగతం పలికారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, డిసిపి షేక్ సలీమా, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, జిలాకు చెందిన పలువురు స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో సింగరేణిది కీలక పాత్ర

- రక్షణతో పనిచేస్తూ లక్ష్యాలు సాధించాలి
- కొత్త గనులు సాధించాం
- సింగరేణి సీఎండీ బలరాం
- సింగరేణి స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ ఇటు దేశ అభివృద్ధిలో అటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని సింగరేణి సీఎండీ డైరెక్టర్ బలరాం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రధాన స్టేడియంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకలకు చైర్మన్ బలరాం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మన భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, అంతరిక్ష పరిశోధనలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ఉన్నతిని సాధించామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును అందించడమే కాక మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం తగినంత బొగ్గును సింగరేణి సరఫరా చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థను మరింత పటిష్టపరచడం దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడం కోసం కంపెనీ తన వంతుగా బొగ్గు ఉత్పత్తిని అనతి కాలంలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. థర్మల్ విద్యుత్ ను 3,000 మెగావాట్లకు, సోలార్ విద్యుత్ ను 5,000 మెగావాట్లకు పెంచాలని ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు.

నేటి ఆధునిక కాలంలో అత్యంత అవసరమై ఉన్న కీలక ఖనిజాల రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించాలని నిర్ణయించిందన్నారు. త్వరలోనే పలు రకాల కీలక ఖనిజాల అన్వేషణలోనూ ఉత్పత్తిలోనూ స్వయంగా కానీ జాయింట్ వెంచర్ కంపెనీల ద్వారా గానీ ప్రవేశించనున్నదని తెలిపారు. ఈ విధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర దేశ అభివృద్ధికి పునరంకితమై పని చేస్తుందని అన్నారు. నేడు బొగ్గు మార్కెట్ లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని గతంలో దక్షిణ భారతదేశంలో కేవలం సింగరేణి సంస్థ ఒక్కటే బొగ్గును ఉత్పత్తి చేస్తుండేదని కానీ ఇప్పుడు అనేక ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలు బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయని తెలిపారు. ఈ కంపెనీలతో సింగరేణి పోటీపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కోల్ ఇండియా వారు గత దశాబ్ద కాలంలో బొగ్గు ధరలను కేవలం 20 శాతం మాత్రమే పెంచగా మన సింగరేణిలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వలన ప్రతీ వేజ్ బోర్డుకు పెరుగుతున్న జీతాల వల్ల బొగ్గు ధరలను క్రమంగా పెంచుతూ ఇప్పుడు 170 శాతం వరకు వచ్చామన్నారు. భూగర్భ గనుల్లో కూడా ఉత్పత్తి వ్యయం పెరగడంతో మనం బొగ్గు ధరలను పెంచుకోవాల్సి వచ్చిందన్నారు. ముఖ్యంగా సౌర పవన విద్యుత్ పెద్ద ఎత్తున అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం మన బొగ్గుకు డిమాండ్ క్రమంగా తగ్గుతుందన్నారు. బొగ్గు ధరతో పాటు బొగ్గు నాణ్యత కూడా ఎంతో ప్రధానమైన అంశంగా మారిందన్నారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడు బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గ్రేడ్ ఏమాత్రం తగ్గినా సరే కోట్లాది రూపాయల పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే వినియోగదారులు బొగ్గు ధర ఎక్కువగా ఉందని తగ్గించాలని కోరుతున్నారని దీనికి తోడు మనం హామీ ఇచ్చిన గ్రేడ్ బొగ్గు ఇవ్వనట్లయితే వారి విశ్వాసాన్ని మరింతగా కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి గనుల వద్ద సీహెచ్ పీ ల వద్ద నాణ్యత పెంపుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

సింగరేణి సంస్థను అనేక కష్ట సమయాల్లో బయటకు తీసుకొచ్చిన చరిత్ర కార్మికులకు ఉందన్నారు. కంపెనీ మనుగడ గురించి లోతుగా ఆలోచించి పని సంస్కృతిని మెరుగు పరచడానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇవ్వబడిన షిఫ్టులో ఎనిమిది గంటలు సమయాన్ని సద్వినియోగం చేయాలని ప్రతీ షిఫ్టులో భారీ యంత్రాలను ఎనిమిది గంటల సమయం వినియోగించేలా చూడాలన్నారు. సంస్థ ఉంటేనే మనం ఉంటామని సంస్థ నిలబడాలంటే వినియోగదారులు మనతో ఉండాలన్నారు. వినియోగదారులు మనతో ఉండాలంటే బొగ్గు ధర తగ్గాలి బొగ్గు ధర తగ్గించాలంటే మనం బాగా పనిచేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని కృషి చేసారని ఆశిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

సంస్థలో ఇప్పుడు 25,000 మంది వరకు యువ కార్మికులు ఉన్నారని యువ కార్మికులు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదన్నారు. సీనియర్ కార్మికుల నుంచి పని మెలకువలు తెలుసుకుంటూ వారితో కలిసిమెలిసి రక్షణతో పనిచేస్తూ లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.

సింగరేణి సంస్థను పది కాలాల పాటు నిలపాలనే ఉద్దేశంతోనే వివిధ రకాల వ్యాపార విస్తరణ చర్యలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను సాధించుకోవడం జరిగిందన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ మధ్యనే ప్రారంభించామని తెలిపారు. కొత్తగూడెంలో వీకే ఓపెన్ కాస్ట్ గనిని, ఇల్లందులోని రొంపేడు ఓపెన్ కాస్ట్ గనిని, రామగుండంలో రామగుండం కోల్ మైన్, బెల్లంపల్లిలోని గోలేటి ఓపెన్ కాస్ట్ గనులను త్వరలోనే ప్రారంభించు కోపోతున్నామని తెలిపారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పాత సంపుపై ఏర్పాటు చెయ్యబోతున్నామన్నారు. కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే కోటి 25 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త క్వార్టర్ల నిర్మాణం చేపట్టడం జరుగు తుందన్నారు. కార్మికుల బిడ్డలకు కూడా సివిల్స్ లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయినట్లయితే లక్ష రూపాయల ప్రోత్సాహక నగదు బహూకరించడం జరుగుతుందని పలుచోట్ల కొత్తగా ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేపట్టి వాటిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ నంబర్ వన్ గా ఉంటుందని చెప్పారు. అదే సమయంలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేశారు. హెడ్ ఆఫీస్ లో కూడా ఇటీవలనే ఫేస్ ఐడెంటిఫికేషన్ ద్వారా అటెండెన్స్ అనే పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగిందని ఇదే పద్ధతి ఇతర గనులలో కూడా ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. కార్మికులు అధికారులు అందరూ ఉత్పాదకత పెంపు దలకు పని గంటలు సద్వినియోగానికి సహకరించాలని ప్రతి ఒక్కరూ ఇది నా సంస్థ అనే భావనతో పని చేస్తే సింగరేణి కంపెనీకి తిరుగుండదన్నారు. అనంతరం ఉత్తమ కార్మికులను సన్మానించి బహుమతులను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు జిఎంలు ఏజీఎంలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జనం పవర్, భీమదేవరపల్లి, ఆగస్టు 15:** మండల వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీవో వీరేశం, తహసీల్దార్ కార్యాలయంలో ప్రవీణ్ కుమార్, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సాయిబాబు, వంగర లో జి. దివ్య, వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాలు ఆవిష్కరించి స్వాతంత్ర్యం కోసం పాటుపడిన వారి త్యాగాలు గుర్తు చేసుకున్నారు.

**గాంధీనగర్‌లో..**

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో సాహు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ వేడుకల్లో పార్నందుల క్రాంతి, పంతంగి వినయ్, మచినపల్లి రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి ఆదాము, బొప్పరాజు అశోక్, సట్కూరి రాకేష్, గాజుల క్రాంతి, కార్తీక్, మందా రాజు, మంద సంపత్, పిల్లి సురేష్, పిల్లి రమేష్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం




**జనం పవర్, బెజ్జంకి, ఆగస్టు 15:** మండలంలోని బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం ఎస్సై బి.సౌజన్య బహుమతులను ప్రదానం చేశారు. వారం రోజుల క్రితం బేగంపేట ప్రభుత్వ పాఠశాలను ఎస్సై బి.సౌజన్య సందర్శిచి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలని, బహుమతులను తానే సొంత డబ్బులతో బహుమతులను ప్రదానం చేస్తానని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై బి.సౌజన్య 5000 విలువగల బహుమతులను క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

## నవరాత్రుల ఉత్సవాలను వైభవంగా జరుపుకుందాం

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**జనం పవర్, భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 15:** శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభం కానున్న శ్రీ గణపతి నవ రాత్రి మహోత్సవాలు, శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ దేవి శరన్నవరాతి మహోత్సవాలను వైభవంగా జరుపుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దేవస్థానాలు ప్రచురించిన ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆహ్వాన పథకాలను ఈవోల ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉత్సవాలు రెట్టింపు ఉత్సాహంతో జరుపకునేందుకు అన్నివిధాలా సహకరిస్తానని తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖా అధికారులు, పాలకవర్గం, అర్చకులు సమష్టి నిర్ణయాలతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్సవాలకు పోలీస్, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్ శాఖలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ఈవో రజని, పెద్దమ్మగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, ఆలయాల అర్చకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఉద్యమాలతోనే తెలంగాణ ఏర్పాటు

**జనం పవర్, రామగుండం, ఆగస్టు 15:** త్యాగాల వల్లే దేశం, ఉద్యమాల వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైందని మాజీ ఎమ్మెల్యేలు కోరు కంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రామగుండం బీఆర్ఎస్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే దేశ స్వాతంత్ర్యం లభించిందని, అలాగే మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో సాగిన ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ రైతులు, కార్మికులు, ఉద్యోగులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలుగా పాలనలో ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధిలో విఫలమైందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌కే డెయిరీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ**





**జనం పవర్, వర్గల్, ఆగస్టు 15:** స్థానిక ఎస్ఆర్‌కే డెయిరీలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఎస్ఆర్‌కే డైరెక్టర్ శివరామకృష్ణ, జనరల్ మేనేజర్ భాస్కర్ యాదవ్, సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. డెయిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశాంస పత్రాలు అందజేశారు.





# రాష్ట్రాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**జనం పవర్, సిద్దిపేట, ఆగస్టు 15:** రాష్ట్రాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సిద్దిపేట జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, మంంత్రి 79వ భారత స్వాతం త్ర్యదినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, పంట రుణమాఫీ. రైతు భరోసా, ఆరోగ్య శ్రీ పథకం. గృహ జ్యోతి, మహాలక్ష్మి, సన్న బియ్యం, వ్యవసాయ శాఖ, రైతు నేస్తం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నామని తెలిపారు. . సిద్దిపేట కమిషనర్ కార్యాలయంలో కలెక్టర్ కె, హైమా వతి, ఉప కలెక్టర్ గర్మీ అగర్వాల్, సీపీ అనురాధ సమక్షంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. పిల్లల నృత్యాలు, ఆటపాటలు, పిరమిడ్ కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. ఈ కార్యక్రమలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పాలు, నీళ్ల ధర సమానం

**- ఆవేదనలో పాడి రైతులు**

**జనం పవర్, వేలేరు, ఆగస్టు 15:** ఆవు పాల గిట్టుబాటు ధర పెంచాలని హనుమ కొండ జిల్లా వేలేరు మండలంలోని పాడి రైతులు కోరుతున్నారు. వేలేరు మండలంలో లీటర్ ఆవు పాలకు 42 రూపాయలు చెల్లిస్తున్నారు. లీటర్ వాటర్ బాటిల్ కూడా అంతే ధరకు వస్తుందని వారు వాపోతున్నారు. పాలకు, నీళ్లకు ఒకే ధర ఉండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికే ఈ రంగంలో ఉన్న పాడి రైతులతో పాటు పశు పోషణ రంగంలోకి కొత్తగా వచ్చేవారు ఆందోళన చెందుతున్నారు. దీంతో తమకు గిట్టుబాటు కావడం లేదని వారి పశువులను తక్కువ ధరకు అమ్ముతున్నారు. 90 వేల రూపాయల విలువ గల పాడి పశువును కేవలం 50 వేల రూపాయలకే అమ్ముతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడి ఆవుల పాల గిట్టుబాటు ధర పెంచి తమకు న్యాయం చేయాలని వేలేరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



## గ్రామ అభివృద్ధికి రవాణా కీలకం

**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జనం పవర్, పాలకుర్తి ఆగస్ట్ 15:** గ్రామ అభివృద్ధికి రవాణా కీలకమని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో శుక్రవారం పల్లెవెలుగు బస్సు సేవలను ఘనంగా ప్రారంభించారు. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ ప్రధాన అతిథులుగా పాల్గొని గ్రామ ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎల్కలపల్లి-గుంటూరుపల్లి-రేపల్లెవాడ-సబ్బితం- పెద్దపల్లి మార్గంలో నడిచే ఈ కొత్త బస్సు సేవలు విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులకు సులభ రవాణా సౌకర్యం అందించనున్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయం. ఈ మార్గం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం, రైతుల పంట రవాణా సౌకర్యం మెరుగవుతుంది’ అన్నారు. మనాలి ఠాకూర్ మహిళలు, వృద్ధులు, చిన్నారుల ప్రయాణ సౌకర్యం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సభ్యులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పూలమాలలు, హారతులతో ఎమ్మెల్యే దంపతులను స్వాగతించారు. గ్రామ ప్రజలు ఈ సేవ అందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజల సమస్యలు విని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, మరిన్ని సేవలందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## లక్ష్యంతో చదివితేనే ఉత్తమ ఫలితాలు

**చర్ల:** చదువు ఏదైనా లక్ష్యంతో చదివితేనే సత్ఫలితాలు వస్తాయని, దీనికి క్రమశిక్షణ తోడైతే సంస్కారం చదువు రెండూ వస్తాయని పూర్వ విద్యార్థి అదే గవర్నమెంట్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన ఉపాధ్యాయులు, ముత్తవరపు శ్రీధర్ బాబు అన్నారు. చర్ల మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అభినందించారు. చర్లకు చెందిన ఇమ్మంది కుష శ్రీ హర్షిత తండ్రి ఇమ్మంది రాంబాబు రమణల, కుమార్తె స్కూల్లో ప్రధమ స్థానంలో 518 మార్కులు సాధించి 2024 2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ, పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించి, ప్రధమ, స్థానంలో నిలిచింది ద్వితీయ స్థానాలలో గొంపల్లి గ్రామానికి చెందిన రాట్నాల సాయి మణి అపూర్వ, తల్లిదండ్రులు రాట్నాల శ్రీరామ్ మూర్తి వెంకటరమణ, 491 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ముత్తవరపు వేణునాథం సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, ముత్తవరపు పవన్ కుమార్ శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి, నగదు పురస్కారం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి స్థాయికి చేరుకుంటారని, తల్లిదండ్రులు పిల్లల నుండి ఆశించేది డబ్బు ఇంకా వేరే దో కాదని అందరిలో మంచి పేరు తెచ్చుకొని వారికి మంచి పేరు తేవాలని, మంచి ప్రయోజకులు ఐతే ఆ తల్లిదండ్రులు పడే సంతోషం మాటల్లో చెప్పలేనిది అని వారు అన్నారు. అందుకే ప్రతి విద్యార్థి తమ కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పడే కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని చదవాలని అన్నారు. అలాగే వచ్చే రెండూ సంవత్సరాలు ఇంటర్ లో మరింత కష్టపడి ఇష్టంతో చదవాలని ఎందుకంటే వచ్చే ఈ రెండు సంవత్సరాలే మీ విజయానికి, మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవటానికి ఇది ఒక అవకాశం అని అన్నారు. స్థానికంగా నేను లేకున్నా ప్రతి సంవత్సరం మార్కులు రాగానే గుర్తుంచుకునే ఆయనే ఫోన్ చేసి మార్కులు తెలుసుకొని విద్యార్థులను సన్మానించడం, ఉపాధ్యాయులను అభినందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు స్కూలు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## దయానంద్‌ను సన్మానించిన యువజన సంఘాల సభ్యులు

**ఏర్గట్ల:** మండలంలోని బట్టపూర్ గ్రామంలో సేవ కార్యక్రమాలు చేపడుతున్న మూడ్ దయానంద్ ను స్థానిక అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులతోపాటు గ్రామస్తులు 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం శాలువాతో సన్మానించి, మేమంటును అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ... దయానంద్ గ్రామంలో ఎవరికైనా సమస్యలు ఉంటే సమస్యలు తీరుస్తూ, గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని గ్రామంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజల సమస్యలు తీరుస్తూ తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అన్నారు.




## 'ఇదేం మీ ఇల్లు కాదు'.. ఫొటోగ్రాఫర్లపై అలియా అసహనం

సెలబ్రిటీల ఫొటోలు తీయాలన్న అత్యుత్సాహంతో ఒక్కోసారి ఫొటోగ్రాఫర్లు ప్రవర్తించే తీరు తారలకు చిరాకు తెప్పిస్తుంటుంది. తాజాగా బాలీవుడ్ నటి అలియాభట్ ఫొటోగ్రాఫర్లపై అసహనానికి గురయ్యారు. తన ఇంటి ఆవరణలోకి వచ్చిన వారిని దయచేసి బయటకు వెళ్లండంటూ విజ్ఞప్తి చేశారు. గురువారం పికిల్ బాల్ గేమ్ ఆడి ఇంటికి వచ్చిన అలియా అక్కడ ఫొటోగ్రాఫర్లను చూసి తీవ్ర అసహనానికి గురయ్యారు. వారంతా ఆమె ఇంటి ఆవరణలోకి ప్రవేశించి ఫొటోలు తీయడాన్ని గమనించిన ఆలియా 'లోపలికి రాకండి.. ఇదేం మీ ఇల్లు కాదు. దయచేసి బయటకు వెళ్లండి' అని కోరారు. ఈ వీడియోపై నెటిజన్‌లు కూడా ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అనుమతి లేకుండా ఫొటోలు తీసే అధికారం లేదని ఒకరు కామెంట్ చేయగా.. మితిమీరిన స్వేచ్ఛ ఎప్పటికైనా ప్రమాదమే అని మరో యూజర్ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇక సినిమాల విషయానికొస్తే.. అలియా తాజాగా 'వార్ 2'లో కనిపించి సర్‌ప్రైజ్ చేశారు. బాబీదేవోల్‌తో కలిసి ఓ సన్నివేశంలో తళుక్కున మెరిశారు. అలాగే 'ఆల్ఫా'లో నటిస్తున్నారు. ఇది శివ్ రావేల్ దర్శకత్వంలో రానుంది. 'వార్ 2', 'ఆల్ఫా' రెండూ యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగమేనన్న విషయం తెలిసిందే.




## 'కూలీ' రికార్డు.. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతంటే?

రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన 'కూలీ' సినిమా రికార్డు నెలకొల్పింది. విడుదల రోజు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగా నిలిచింది. బాక్సాఫీసు ముందుకు గురువారం వచ్చిన ఈ సినిమా రూ.151+ కోట్లు (గ్రాస్) కలెక్ట్ చేసింది. నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సోషల్ మీడియా వేదికగా వివరాలు వెల్లడించింది.

**'లియో'ను అధిగమించిన 'కూలీ'**

ఫస్ట్ డే అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ్ సినిమాగా ఇప్పటి వరకూ 'లియో' ఉంది. తొలి రోజు దాదాపు రూ.140 కోట్లకుపైగా కలెక్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 'లియో' తర్వాత 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (రూ.100+ కోట్లు), '2.0' (రూ.100 కోట్లు) ఉన్నాయి. లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సీయూ)తో ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్న లోకేశ్.. రజనీకాంత్‌తో 'కూలీ'ని ప్రకటించిన క్షణం నుంచే ఆసక్తి నెలకొంది. నాన్ ఎల్‌సీయూ మూవీగా రూపొందిన ఈ చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ తదితరులు యాక్ట్ చేయడంతో అంచనాలు భారీగా పెరిగాయి. ఆ ప్రభావం అడ్వాన్స్ బుకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. ఓవర్సీస్‌లో.. ప్రీ బుకింగ్స్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తమిళ్ మూవీగానూ రికార్డు నెలకొల్పింది.










## మహిళా అథ్లెట్లకు జన్యుపరీక్ష

ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించే భారత మహిళా అథ్లెట్లందరికీ ఎస్‌ఆర్‌వై జన్యుపరీక్షను భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్‌ఐ) తప్పనిసరి చేసింది. ప్రపంచ అథ్లెటిక్స్ ఆదేశాల మేరకు ఏఎఫ్‌ఐ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ సెప్టెంబరు 13న టోక్యోలో ఆరంభం కానున్నాయి. ఎస్‌ఆర్‌వై జన్యువు ఉందా లేదా అన్నది తెలుసుకోవడానికి ఎస్‌ఆర్‌వై పరీక్ష చేస్తారు. పాజిటివ్ వస్తే మహిళల విభాగంలో పోటీపడేందుకు అనుమతించరు. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో మహిళల విభాగంలో పాల్గొనాలనుకునే అథ్లెట్లందరికీ ఈ పరీక్షను తప్పనిసరి చేస్తూ ప్రపంచ అథ్లెటిక్స్ జూన్ 20న నిర్ణయం తీసుకుంది. జీవితకాలంలో ఒక్కసారి ఈ పరీక్ష చేయించుకుంటే సరిపోతుంది. ఈ పరీక్ష ద్వారా అథ్లెట్ లింగనిర్ధరణ చేయొచ్చు. సాధారణంగా ఎస్‌ఆర్‌వై జన్యువు పురుషుల్లో ఉంటుంది. ''అత్యున్నత స్థాయిలో మహిళల విభాగంలో పోటీపడాలనుకునే అథ్లెట్ శారీరకంగా మహిళ అయ్యుండాలి'' అని ప్రపంచ అథ్లెటిక్స్ అధ్యక్షుడు సెబాస్టియన్ కో గతంలో వ్యాఖ్యానించారు.

## అతడే భారత క్రికెట్‌లో రైజింగ్ స్టార్: రవిశాస్త్రి

టెస్టు సిరీస్‌లో ఏకంగా 750+ పరుగులు చేసి అదరగొట్టాడు. కేవలం పాతికేళ్ల వయసులోనే జట్టు పగ్గాలను చేపట్టిన గిల్ క్లిష్టమైన తొలి సిరీస్‌ను డ్రాగా ముగించాడు. ప్లేయర్ ఆఫ్ ది జులై అవార్డునూ సొంతం చేసుకోవడం గమనార్హం. ఇప్పుడు మిగతా రెండు ఫార్మాట్ల నాయకత్వ పగ్గాలను అతడికే అప్పగించాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఈక్రమంలో భారత రైజింగ్ స్టార్‌గా గిల్‌ను అభివర్ణిస్తూ మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. ''ఇప్పుడున్న యువ క్రికెటర్లంతా అద్భుతంగా ఆడుతున్నారు. అయితే, రైజింగ్ స్టార్ ఎవరు అని అడిగితే మాత్రం శుభ్‌మన్ గిల్ అని చెబుతా. అతడు సుదీర్ఘకాలం ఇలాగే ఆడేయగలడని నిరూపించాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో గిల్ ఆటను చూశాం. ఇప్పుడు అతడి వయసు కేవలం 25 ఏళ్లే. చాలా భవిష్యత్తు ఉంది. ఇప్పుడున్న అనుభవంతో ఇలాగే కొనసాగితే తిరుగుండదు. అతడి బ్యాటింగ్ చేసే తీరు చూస్తే అర్థమవుతుంది. అలవోకగా బంతిని ఆడేస్తున్నాడు. భారీ ఇన్నింగ్స్‌లు ఆడేంత సత్తా ఉంది'' అని రవిశాస్త్రి వెల్లడించాడు.

**ఆ రెండింట్లో కోహ్లీ బెస్ట్**

''బ్యాటర్‌గా కోహ్లీ అద్భుతాలు చేశాడు. అలాగే సారథిగానూ టీమ్ఇండియాను ఉన్నతస్థాయికి తీసుకెళ్లాడు. ఐదేళ్లపాటు వరల్డ్ నంబర్ 1 జట్టుగా ఉందంటే అతడి పట్టుదలే కారణం. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌లో అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నేను గుర్తించిన అద్భుత సారథుల్లో అతడు ఒకడు. కోహ్లీతో కలిసి జట్టును నడిపించే అవకాశం వచ్చింది. ధోనీ తర్వాత టీమ్ఇండియాను ముందుకుతీసుకెళ్లడంలో కోహ్లీదే కీలక పాత్ర. బ్యాటర్‌గానూ ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తాడు. ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలవనంత మాత్రాన బాధ పడక్కర్లేదు. ఇక్కడ అదృష్టం కూడా కలిసి రావాల్సిన అవసరం ఉంది'' అని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు. కోహ్లీ నాయకత్వంలో టీమ్ఇండియా ఉన్నతస్థాయికి దూసుకెళ్లినా.. ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవలేకపోవడం అతడి సారథ్య కెరీర్‌లో పెద్ద లోటు.




PRINTED PUBLISHED,OWNED BY G.THIRUPATHI,PRINTED AT SRK PRINTERS (V)KOKKERAKUNTA (M)RAMADUGU (D)KARIMNAGAR 505001.TELANGANA,
PUBLISHED FROM H.NO 10-6-219, KISAN NAGAR,KARIMNAGAR 505001,TELANGANA.RNI NO TEL TEL/2016/69862, EDITOR:BANDARI MARUTHI.